http://www.agnidharanews.com

# అగ్నిధార

శుక్రవారం 6 జూన్ 2025

నిజాల నిప్పు కణిక

ఎడిటర్: చేగొండ రవి కుమార్ యాదవ్

పేజీలు : 5 వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad

## విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 80088 17828



# రేషన్... పరేషాన్

- తెలంగాణలో రేషన్ షాపుల ముందు ప్రజలు బియ్యం తీసుకోవడానికి పడిగాపులు
- గంటల తరబడి క్యూలో నిలబడలేక సంచులు, చెప్పులు పెడుతున్నారు
- ఒక వ్యక్తికి రేషన్ ఇచ్చేందుకు దాదాపు 30 నిమిషాల సమయం పడుతుందని లబ్దిదారులు ఆవేదన
- మూడు నెలల రేషన్ ఒకేసారి ఇవ్వడంతో ఉదయం ఆరు గంటల నుంచే క్యూలో నిల్చొని, సర్వర్ ప్రాబ్లం ఉండడంతో గంటల తరబడి క్యూ లైన్లో ప్రజల ఇబ్బంది

హైదరాబాద్

సన్నబియ్యానికి తెలంగాణలో డిమాండ్ పెరిగింది. తెలంగాణలో రేషన్ షాపుల ముందు ప్రజలు బియ్యం తీసుకోవడానికి పడిగాపులు కాస్తున్నారు. గంటల తరబడి క్యూలో నిలబడలేక సంచులు, చెప్పులు పెడుతున్నారు. ఒక వ్యక్తికి రేషన్ ఇచ్చేందుకు దాదాపు 30 నిమిషాల సమయం పడుతుందని లబ్దిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మూడు నెలల రేషన్ ఒకేసారి ఇవ్వడంతో ఉదయం ఆరు గంటల నుంచే క్యూలో నిల్చొని, సర్వర్ ప్రాబ్లం ఉండడంతో గంటల తరబడి క్యూ లైన్లో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఎందుకు ఆలస్యమవుతుందని రేషన్ డీలర్ లను నిలదీయగా, సర్వర్ ప్రాబ్లం ఉందని సాంకేతిక నిపుణులు వచ్చి సరి చేసేవరకు ఏం చేయలేమని సమాధానం ఇస్తున్నారు. కూలి పనులు, ఉద్యోగాలు మానుకొని లైన్ లో నిలుచుంటున్నామని ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. మూడు నెలల రేషన్ ఒకేసారి ఇచ్చేముందు సాంకేతిక లోపాలను సరిచేసుకోవడం తెలియదా అంటూ ప్రభుత్వాన్ని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే రేషన్ ఇచ్చే ప్రక్రియ వేగవంతం చేయాలని డిమాండ్ చేస్తున్నారు. తెలంగాణలో సన్న బియ్యానికి మంచి డిమాండ్ ఏర్పడింది. రేషన్ దుకాణాల్లో తెలుపు రంగు రేషన్ కార్డు దారులకు సన్నబియ్యం పంపిణీ చేస్తుండటంతో ప్రజలు హ్యాపీ ఫీలవుతున్నారు. - మిగతా 3లో



## కర్ణాటక ప్రభుత్వానికి హైకోర్టు వార్నింగ్

- తొక్కిసలాటను సుమోటగా తీసుకున్న కోర్టు
- కనీస వసతులు లేకుండా ఈవెంట్ ఎవరు ఎలా నిర్వహించారు
- ప్రాథమిక దర్యాప్తు తర్వాత వివరాలు వెల్లడించాలి

## త్వరలోనే బాలికా రక్షక టీం

- మేధో మధన సదస్సు ముగింపు సభలో మంత్రి సీతక్క
- ప్రతీ మూడు నెలలకు ఒకసారి ఇలాంటి సదస్సులు నిర్వహిస్తాం
- జిల్లాల్లో ఇలాంటి సదస్సులు నిర్వహించడం ద్వారా అనుకున్న లక్ష్యాలను చేరుకోవచ్చు
- ఈ సదస్సులో మహిళా శిశు సంక్షేమంపై పనిచేస్తున్న స్వచ్ఛంద సంస్థలు, మేధావులు తమ విలువైన సలహాలు ఇచ్చారు.
- బాలికల రక్షణ కోసం బాలికలతో స్నేహ కమిటీలను ఏర్పాటు
- స్వీయ రక్షణ టీంలుగా స్నేహ కమిటీలు పనిచేస్తాయి



## అమ్మ పేరుతో మొక్క నాటండి

- కేంద్రమంత్రి బండి సంజయ్ కీలక పిలుపు
- వాతావరణ మార్పులపై పోరాటానికి, భవిష్యత్ తరాల పరిరక్షణకు మొక్కలు నాటడమే శరణ్య
- మొక్కల పెంపకం ద్వారా ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా భావించాలి
- వాతావరణ మార్పులపై పోరాటం చేయాల్సిన అవసరం ఉంది





## 'పహల్గాం' దోషులను ఇంకా పట్టుకోలేదు

- కాంగ్రెస్ సీనియర్ నేత, రాజ్యసభ సభ్యుడు జైరాం రమేశ్
- అమాయక ప్రజల ప్రాణాలను బలితీసుకున్న ఉగ్రవాదులను ఇంకా పట్టుకోలేదు
- ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయినవారికి ఇప్పటికీ న్యాయం జరగలేదు



## మావోయిస్టు పార్టీకి మరో ఎదురుదెబ్బ

- కాల్పుల్లో అగ్రనేత మృతి
- బీజాపూర్ జిల్లాలో తాజాగా జరిగిన ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు అగ్రనేత నరసింహా అలియాస్ సుధాకర్ మృతి
- పరేషన్ కగార్, ఆపరేషన్ కర్రెగుట్టల పేరుతో మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో కేంద్రం చర్యలు



## పర్యావరణాన్ని కాపాడడానికి కృషి చేయాలి

- ఆక్సిజన్ పెట్టుకొని పోయే పరిస్థితి వస్తుంది.
- మొక్కలు నాటకపోతే భవిష్యత్‌లో ఆక్సిజన్ మాస్కులు పెట్టుకునే పరిస్థితి
- మంత్రి పొన్నం ప్రభాకర్
- కాలుష్య నియంత్రణ చేయకపోవడంతో అనేక రకాల వ్యాధులు వస్తున్నాయి
- ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడాన్ని సామాజిక బాధ్యతగా తీసుకోవాలి.. వాటిని సంరక్షించుకోవాలి
- ప్రపంచ స్థాయి కాంపిటీటివ్ స్కిల్స్ ఉండే ఎడ్యుకేషన్ వచ్చింది.

హైదరాబాద్

మొక్కలను నాటడంలో నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్ తరాలు ఆక్సిజన్ మాస్కులు పెట్టుకునే పరిస్థితి వస్తుందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లోని గోల్కొండ ఏరియా ఆస్పత్రిలో మంత్రి మొక్కలు నాటారు. కాలుష్య నియంత్రణ చేయకపోవడంతో అనేక రకాల వ్యాధులు వస్తున్నాయన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడాన్ని సామాజిక బాధ్యతగా తీసుకోవాలని.. వాటిని - మిగతా 3లో

## అలా చేయడం విద్యార్థిని మానసికంగా వేధించడమే: ఢిల్లీ హైకోర్టు

- ఫీజు వసూలు విషయంలో యాజమాన్యం విద్యార్థుల పట్ల ప్రవర్తించిన తీరుపై అసహనం
- డబ్బు కోసం బహిరంగంగా విద్యార్థులను అవమానించడం సరికాదు



## యువవికాసం లబ్ధిదారుల ఎంపికపైనే ప్రధానంగా చర్చ

- సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన కేబినెట్ మీటింగ్
- పలు కీలక అంశాలపై చర్చ
- యువవికాసం లబ్ధిదారుల ఎంపికపై ప్రధానంగా చర్చ
- రాజీవ్ యువ వికాసం పథకంలో ఐదు లక్షల మందికి లబ్ధి



హైదరాబాద్

సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన కేబినెట్ మీటింగ్ కొనసాగుతోంది. పలు కీలక అంశాలపై చర్చించేందుకు రాష్ట్ర మంత్రివర్గం సచివాలయంలో సమావేశం అయ్యారు. రాజీవ్ యువ వికాసం, ఇందిరమ్మ ఇళ్లు, ఉద్యోగుల పెండింగ్ సమస్యలు, వానాకాలం సాగు తదితర అంశాలపై చర్చ జరుగుతోంది. సమావేశంలో యువవికాసం లబ్ధిదారుల ఎంపికపై నిర్ణయం తీసుకోనున్నారు. రాజీవ్ యువ వికాసం పథకంలో ఐదు లక్షల మందికి లబ్ధి చేకూర్చాలని ప్రభుత్వం భావించగా, అంచనాలకు మించి సుమారు 16 లక్షల 50వేల దరఖాస్తులు వచ్చాయి. మొదటి విడతలో లక్ష రూపాయల వరకు కేటగిరి లబ్ధిదారులకు రాష్ట్ర అవతరణ దినోత్సవం రోజున ప్రారంభించాలని భావించినప్పటికీ.. గందరగోళం తలెత్తే అవకాశం ఉన్నందున వాయిదా వేశారు. మరికొంతమందికి - మిగతా 3లో

# కర్ణాటక ప్రభుత్వానికి హైకోర్టు వార్నింగ్




**బెంగళూరు :** ఆర్సీబీ ఐపీఎల్ ట్రోఫీ విజయాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కార్యక్రమం విషాదంతో ముగిసింది. చిన్నస్వామి స్టేడియంలో జరిగిన తొక్కిసలాటపై హైకోర్టు సుమోటోగా విచారణ చేపట్టింది. ప్రభుత్వంపై సీరియస్ అయ్యింది. కనీస వసతులు లేకుండా ఈవెంట్ ఎవరు ఎలా నిర్వహించారని ప్రశ్నించింది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఐపీఎల్ విజయోత్సవ వేడుకల సందర్భంగా బెంగళూరులోని ఎం చిన్నస్వామి స్టేడియం వెలుపల జరిగిన తొక్కిసలాటపై కర్ణాటక హైకోర్టు బుధవారం అధికారిక విచారణ ప్రారంభించింది. ఈవెంట్ల క్రమం, భద్రతా సన్నద్ధత, జనసమూహ నిర్వహణ ప్రణాళికలు, ఈవెంట్ నిర్వాహకులు, అధికారుల మధ్య సమన్వయాన్ని వివరిస్తూ వివరణాత్మక నివేదికను దాఖలు చేయాలని ధర్మాసనం రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ప్రాథమిక దర్యాప్తు తర్వాత వివరాలు వెల్లడించాలని పేర్కొంది. అందుకు ఐదు రోజుల సమయం ఇస్తూ కోర్టు తదుపరి విచారణను మంగళవారానికి వాయిదా వేసింది. బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వెలుపల జరిగిన తొక్కిసలాట కేసులో రాయల్ ఛాలెంజర్ బెంగళూరు యాజమాన్యం ఇరుక్కుంది. తొక్కిసలాట జరగడానికి కొన్ని గంటల ముందు ఖీఅః యాజమాన్యం సోషల్ మీడియాలో ఒక పోస్ట్ పోస్ట్ పెట్టింది. దీనిపై ఇప్పుడు దర్యాప్తు జరుగుతుంది.మరోవైపు దర్యాప్తులో భాగంగా కర్ణాటక రాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ (ఖూఅం) సీనియర్ సభ్యుల్ని కూడా ప్రశ్నించనున్నారు. సన్మాన వేడుకను ప్లాన్ చేయడంలో వారి పాత్రను ఇప్పుడు బెంగళూరు పోలీసులు మెజిస్టీరియల్ దర్యాప్తు ప్యానెల్ సమీక్షిస్తోంది. జూన్ 4న మధ్యాహ్నం 3:14 గంటలకు, ఖీఅః అధికారిక ఖాతా సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ చీ (గతంలో ట్విట్టర్)లో పోస్ట్ చేశారు. సాయంత్రం 5 గంటలకు విధానసౌధ నుంచి చిన్నస్వామి స్టేడియం వరకు విక్టరీ పరేడ్ ప్రారంభమవుతుందని ధృవీకరిస్తుంది అందులో పేర్కొన్నారు. స్టేడియం లోపల సన్మాన కార్యక్రమం జరుగుతుందని కూడా చెప్పారు. ఉచిత పాస్‌ల కోసం లింక్ కూడా ఇచ్చారు. అభిమానులు పోలీసు మార్గదర్శకాలను పాటించాలని అభ్యర్థించారు.ఆ పోస్ట్‌లో, "విజయోత్సవ కవాతు తర్వాత చిన్నస్వామి స్టేడియంలో వేడుకలు జరుగుతాయి. అభిమానులు అందరూ రోడ్ షోను ప్రశాంతంగా ఆస్వాదించగలిగేలా పోలీసులు , ఇతర అధికారులు నిర్దేశించిన మార్గదర్శకాలు పాటించాలని అభ్యర్థిస్తున్నాము. ఉచిత పాస్‌లు (పరిమిత ప్రవేశం) బష్ట్రనీజూ.తీనీఎజీశ్రీఇఙష్ట్రజీశ్రీశ్రీవనిణవతీబ.ఇనీఎలో అందుబాటులో ఉన్నాయి." అని వెల్లడించారు.

**కుటుంబానికి 10 లక్షల ఆర్థిక సాయం**


రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) జట్టు విజయోత్సవాల సందర్భంగా చిన్నస్వామి స్టేడియం వద్ద జరిగిన తొక్కిసలాట తీవ్ర విషాదాన్ని నింపింది. ఈ దుర్ఘటనలో 11 మంది అభిమానులు మరణించిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో, మృతుల కుటుంబాలకు అండగా నిలిచేందుకు ఆర్సీబీ యాజమాన్యం ముందుకు వచ్చింది. మరణించిన ఒక్కో కుటుంబానికి రూ.10 లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందజేయనున్నట్లు ప్రకటించింది. ఈ విషయాన్ని ఆర్సీబీ తమ అధికారిక 'ఎక్స్' ఖాతా ద్వారా వెల్లడించింది.ఈ ఘటనలో గాయపడిన వారికి కూడా అండగా నిలవాలని ఆర్సీబీ నిర్ణయించింది. వారి చికిత్స ఖర్చుల నిమిత్తం 'ఆర్సీబీ కేర్స్' పేరిట ప్రత్యేకంగా నిధులు సేకరించనున్నట్లు యాజమాన్యం తెలిపింది. ఇదిలా ఉండగా, కర్ణాటక ప్రభుత్వం కూడా ఈ దుర్ఘటనపై తక్షణమే స్పందించి, మృతుల కుటుంబాలకు రూ.10 లక్షల చొప్పున పరిహారం ప్రకటించిన విషయం తెలిసిందే.ఈ దుర్ఘటనపై ఆర్సీబీ యాజమాన్యం తీవ్రగ్భ్రాంతి వ్యక్తం చేసింది. "చిన్నస్వామి స్టేడియం వద్ద జరిగిన తొక్కిసలాట వార్త విని గ్భ్రాంతికి గురయ్యాం. మృతుల కుటుంబాలకు మా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాం. మా అభిమానులందరూ క్షేమంగా ఉండాలని కోరుకుంటున్నాం" అని ఆర్సీబీ తమ ప్రకటనలో పేర్కొంది. మీడియా కథనాల ద్వారానే ఇది తమ దృష్టికి వచ్చిందని, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో ఈ దుర్ఘటన చోటుచేసుకుందని తెలిపింది."మాకు ప్రతి ఒక్కరి క్షేమం అత్యంత ముఖ్యం. ఈ దుర్ఘటన గురించి తెలిసిన వెంటనే మా కార్యక్రమాలన్నింటినీ రద్దు చేసుకున్నాం. బాధిత కుటుంబాలకు మా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాం. స్థానిక అధికారులకు మా పూర్తి సహకారం అందిస్తాం. ఈ కష్ట సమయంలో మాకు మద్దతుగా నిలిచే వారికి ఒకటే విజ్ఞప్తి చేస్తున్నాం, దయచేసి అందరూ సురక్షితంగా ఉండండి" అని ఆర్సీబీ యాజమాన్యం బుధవారం విడుదల చేసిన ప్రకటనలో అభ్యర్థించింది.

## కొడుకు మృతిపై తల్లడిల్లిన తల్లి కన్నీటి పర్యంతమైన డిప్యూటీ సీఎం



ఐపీఎల్ 2025లో టైటిల్ దక్కించుకున్న రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) విజయోత్సవంలో తొక్కిసలాట ఘటన తీవ్ర విషాదాన్ని నింపింది. బెంగళూరులోని విధాన సౌధా, చిన్నస్వామి స్టేడియంలో నిర్వహించిన వేడుకల్లో జరిగిన తొక్కిసలాటలో అమాయకులు ప్రాణాలు కోల్పోయారు. ఈ విషాద సమయంలోఅనేక హృదయవిదారక దృశ్యాలు, కథనాలు అందర్నీ కలచి వేస్తున్నాయి. ముఖ్యంగా క్రికెట్ మీద పిచ్చితో, తమ అభిమాన క్రికెటర్లను చూడాలన్న ఆశతో వచ్చిన యువకులు ప్రాణాలు కోల్పోవడం యావత్ క్రికెట్ ప్రపంచాన్ని దిగ్భ్రాంతికి గురించేసింది. ఇది ఇలా ఉంటే "పోస్టమార్టం చేయకుండానే తన కొడుకు మృతదేహాన్ని ఇవ్వాలని బిడ్డను కోల్పోయిన తల్లి వేడుకుంది. దీనిపై ఉప ముఖ్యమంత్రి డి.కె. శివకుమార్ భావోద్వేగానికి లోనయ్యారు. తల్లి బాధను అర్థం చేసుకోగలం. కానీ అది చట్టపరమైన ప్రక్రియ అంటూ శివకుమార్ కన్నీటి పర్యంతమయ్యారు. నిన్న బెంగళూరులో జరిగిన తొక్కిసలాటలో ఒక్కగానొక్క కొడుకును కోల్పోయిన తండ్రిని ఓదార్చడం ఎవ్వరి తరమూ కాలేదు. "కనీసం నా కొడుకు మృతదేహాన్ని నాకు ఇవ్వండి. పోస్టమార్టం చేయవద్దు, ముక్కలుగా కోయ వద్దు.." అంటూ అధికారులను వేడుకున్నాడు. తనకు తెలియకుండానే వచ్చాడు.. ఇప్పుడు ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి ఎవ్వరొచ్చినా నా బిడ్డను తీసుకురాలేరు అంటూ కన్నీరుమున్నీరయ్యాడు కేంద్ర మంత్రి శోభా కరంద్లజే శివకుమార్ వెంటనే రాజీనామా చేయాలని తొక్కిసలాటపై దర్యాప్తు చేయడానికి హైకోర్టు న్యాయమూర్తి నేతృత్వంలో దర్యాప్తు కమిటీని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసిన నేపథ్యంలో శివకుమార్ స్పందించారు. ఈ విషాదంపై బీజేపీ రాజకీయం చేస్తోందని మండిపడ్డారు. కాగా సంఘటన జరిగిన వెంటనే డిప్యూటీ సీఎం క్షమాపణలు చెప్పారు. 35వేల మంది కూర్చునే సామర్థ్యం ఉన్న స్టేడియంలో భారీ జనసమూహం సరిపోలేదన్నారు. మరోవైపు ఊహించని దానికంటే సుమారు 8 లక్షల మంది జనం రావడంతోనే ప్రమాదం జరిగిందని కర్ణాటక హెూంమంత్రి జి. పరమేశ్వర తెలిపారు. తొక్కిసలాటలో మరణించిన వారి కుటుంబాలకు కర్ణాటక ప్రభుత్వం రూ. 10 లక్షల పరిహారం ప్రకటించింది. అలాగే ఈ విషయంపై మెజిస్టీరియల్ దర్యాప్తునకు ఆదేశించినట్టు ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కూడా ప్రకటించారు.

# అలా చేయడం విద్యార్థిని మానసికంగా వేధించడమే



**ఢిల్లీ:** దేశ రాజధానిలో ఓ ప్రైవేటు పాఠశాల యాజమాన్యంపై ఢిల్లీ హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఫీజు వసూలు విషయంలో యాజమాన్యం విద్యార్థుల పట్ల ప్రవర్తించిన తీరుపై అసహనం వ్యక్తం చేసింది. డబ్బు కోసం బహిరంగంగా విద్యార్థులను అవమానించడం సరికాదని పేర్కొంది. ద్వారకాలోని ఓ ప్రైవేటు పాఠశాల యాజమాన్యం 30మందికి పైగా విద్యార్థుల పట్ల దారుణంగా ప్రవర్తించింది. వారి తల్లి దండ్రులు సమయానికి ఫీజు చెల్లించడంలో విఫలమయ్యారనే కారణంతో బహిరంగంగా వారిని అవమానించింది. విద్యార్థులను స్కూల్ జాబితాలో నుంచి తొలగించింది. వారిని స్కూల్‌కి రాకుండా చేసింది. అందుకోసం సిబ్బందిని కూడా నియమించింది. దీనిపై కొందరు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన హైకోర్టు.. పాఠశాల యజమాన్య చర్యపై అసహనం వ్యక్తం చేసింది. "కేవలం డబ్బు కోసం విద్యార్థుల పట్ల ఈ విధంగా ప్రవర్తించడం సరికాదు. ఫీజు కోసం వారిని బలవంతం చేయడం, బెదిరించడం ఆమోదయోగ్యం కాదు. అలా చేయడం ద్వారా విద్యార్థిని మానసికంగా వేధించడమే అవుతుంది. పాఠశాలలు వాణిజ్య సంస్థల్లా ప్రవర్తించకూడదు. విద్యార్థులను లోనికి రానివ్వకుండా చేయడం విద్యా సంస్థల ప్రాథమిక ధర్మానికి విరుద్ధం. సామాన్యుడి ప్రాణం విలువ చాయ్ కప్పు కంటే చౌకనా?.. 'తొక్కిసలాట'పై హర్ష్ గోయెంకా పోస్ట్ డబ్బు అర్జించడమే లక్ష్యంగా పాఠశాలలు నెలకొల్పలేదు. విద్యార్థులకు చదువుతో పాటు విలువలు కూడా నేర్పించడం దాని ప్రధాన విధి. పాఠశాలలకు ఫీజుల చెల్లింపునకు సంబంధించి కోర్టు జారీ చేసిన ఆదేశాలు తల్లిదండ్రులు తప్పక పాటించాల్సి ఉంటుంది" అని న్యాయస్థానం పేర్కొంది.

## మావోయిస్టు పార్టీకి మరో ఎదురుదెబ్బ



**చత్తీస్‌గడ్:** మావోయిస్టు పార్టీకి మరో ఎదురుదెబ్బ తగిలింది. బీజాపూర్ జిల్లాలో తాజాగా జరిగిన ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు అగ్రనేత నరసింహ అలియాస్ సుధాకర్ మృతిచెందారు. గురువారం ఉదయం నుంచి నేషనల్ పార్క్ అటవీ ప్రాంతంలో పోలీసులకు మావోయిస్టులకు జరుగుతున్న ఎదురుకాల్పుల్లో సుధాకర్ మృత్యువాత పడ్డారు. ఆపరేషన్ కగార్, ఆపరేషన్ కర్రెగుట్టల పేరుతో మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో కేంద్రం చర్యలు చేపట్టింది. తమతో చర్చలు జరపాలనే మావోయిస్టు పార్టీ ఇదివరకే విజ్ఞప్తి చేసినా అ అంశాన్ని కేంద్ర ప్రభుత్వం పట్టించుకోలేదు. ఈ మేరకు మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో ప్రత్యేక ఆపరేషన్‌లు నిర్వహిస్తున్నారు. మావోయిస్టు కేంద్ర కమిటీలో సభ్యుడిగా ఉన్న హిడ్మాను ఇటీవల పోలీసులు అరెస్ట్ చేయగా, తాజాగా మావోయిస్టు అగ్రనేత సుధాకర్ మృతిచెందడం మావోయిస్టు పార్టీకి ఎదురుదెబ్బ తగిలినట్లయ్యింది. కేంద్ర కమిటీలో కీలక సభ్యుడిగా ఉన్నారు సుధాకర్. అయితే గత ఆరు నెలల్లో ముగ్గురు కేంద్ర కమిటీ సభ్యులు పోలీసుల ఎదురుకాల్పుల్లో మృతిచెందారు. సుధాకర్‌పై రూ. కోటి రివార్డు ఉంది. 2004లో ప్రభు త్వంతో జరిగిన చర్చల్లో సుధాకర్ పాల్గొన్నారు. కాగా, వచ్చే ఏడాది మార్చి నాటికి మావోయిస్టుల లేకుండా చేయడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం అనేక ఆపరేషన్లు నిర్వహిస్తోంది. ఇందులో ఆపరేషన్ కగార్ ఒకటి. ఇది గతేడాది నుంచి ఊపందుకోగా, ఈ ఆపరేషన్ అనేక మంది మావోయిస్టుల కీలక నేతలు హతమయ్యారు. దేశ వ్యాప్తంగా మావో?యిస్టు ప్రభావిత ప్రాంతాల్లో కేంద్రం తన చర్యలను ముమ్మరం చేసింది. ఇదిలా ఉంచితే, మావోయిస్టులపై కేంద్ర చేపడుతున్న చర్యలకు నిరసనగా జూన్ 10వ తేదీన భారత్ బంద్‌కు పిలుపునిచ్చింది మావోయిస్టు కేంద్ర కమిటీ. మావోయిస్టుల ఎన్‌కౌంటర్‌కు నిరసనగా బంద్?కు పిలుపునిచ్చింది. అదే సమయంలో జూలై 11 నుంచి ఆగస్టు 3వ తేదీ వరకూ అమరుల స్మారక సభలు నిర్వహించనున్నట్లు పేర్కొంది. ఈ మేరకు మావోయిస్టు కేంద్ర కమిటీ అభయ్ పేరుతో లేఖ విడుదల చేసింది.

## 4,866కు యాక్టివ్ కేసులు.. ఏడుగురు మృతి




**న్యూఢిల్లీ :** దేశంలో కోవిడ్ కేసులు అంతకంతకూ పెరుగుతున్నాయి. గడచిన 24 గంటల్లో 1,238 కొత్త కేసులు నమోదు కాగా, ఏడుగురు మృతి చెందారు. దేశంలో యాక్టివ్ కేసుల సంఖ్య 4,866కి చేరింది. కోవిడ్-19 కారణంగా మహారాష్ట్రలో ముగ్గురు,ఢిల్లీలో ఇద్దరు, కర్ణాటకలో ఇద్దరు మృతి చెందారు. ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ తెలిపిన వివరాల ప్రకారం బుధవారం కేరళలో కొత్తగా 114 కేసులు నమోదయ్యాయి. దేశంలో అత్యధికంగా కర్ణాటక, పశ్చిమ బెంగాల్, ఢిల్లీలలో కేసులు నమోదయ్యాయి. కేంద్రం గురువారం దేశవ్యాప్తంగా కోవిడ్ మాక్ డ్రిల్ నిర్వహించనుంది. ఈ మేరకు కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ అన్ని రాష్ట్రాలలోని ఆసుపత్రుల సంసిద్ధతను తనిఖీ చేయనుంది. వైద్యాధికారులు ఆక్సిజన్ సరఫరా, అవసరమైన మందుల ఏర్పాట్లను పరిశీలించనున్నారు. అలాగే దేశంలోని ప్రధాన ఆసుపత్రులలో వెంటిలేటర్ల లభ్యతను అంచనా వేయనున్నారు. ఓమిక్రాన్ వేరియంట్‌కు చెందిన ఎన్‌బీ .1.8.1 ఉప-వేరియంట్ కోవిడ్-19 కేసుల పెరుగుదల కారణమని వైద్యులు చెబుతున్నారు.

# శర్మిష్ఠ పనోలికి మధ్యంతర బెయిల్



**కోల్‌కతా:** పశ్చిమ బెంగాల్ పోలీసులు అరెస్ట్ చేసిన సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్ శర్మిష్ట పనోలికి కోల్‌కతా హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. రూ. 10,000 పూచీకత్తు(బెయిల్ బాండ్) సమర్పించాలని ఈ సందర్భంగా కోర్టు ఆదేశించింది. 'లా' విద్యార్థిని అయిన 22 ఏళ్ల శర్మిష్టని కోల్‌కతా పోలీసులు గత వారం గుర్గాంలో అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. సోషల్ మీడియాలో వివాదాస్పద వ్యాఖ్యలు చేశారంటూ ఆమెను కోల్‌కతా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కాగా, ఈ వారం ప్రారంభంలో కోర్టు పనోలికి మధ్యంతర బెయిల్ నిరాకరించింది. 'చూడండి, మనకు వాక్ స్వాతంత్ర్యం ఉంది. కానీ దాని అర్థం మీరు ఇతరులను బాధపెట్టడానికి కాదు. మన దేశం వైవిధ్యమైనది, వివిధ కులాలు, మతాలు, మతాలకు చెందిన వ్యక్తుల గురించి వ్యాఖ్యలు చేసేప్పుడు మనం జాగ్రత్తగా ఉండాలి'. అని జస్టిస్ పార్థ సారథి ఛటర్జీ అన్నారు. పాకిస్థాన్‌పై ఆపరేషన్ సిందూర్ సందర్భంగా సోషల్ మీడియాలో వ్యాఖ్యలు చేశారనే ఆరోపణలతో శర్మిష్టపై దాఖలైన ఫిర్యాదులో ఎటువంటి నేర ప్రవృత్తి లేదని పనోలి తరపు న్యాయవాది కోర్టుకు విన్నవించారు. పహల్గాం ఉగ్రదాడికి ప్రతిస్పందనగా భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ గురించి ఇండియా-పాకిస్థాన్ అంతటా సోషల్ మీడియాలో మాటల యుద్ధం జరిగిందని.. వీరిలో ఎక్కువమంది పర్యాటకులని ఆయన కోర్టుకు తెలియచెప్పే ప్రయత్నం చేశారు. ఇలా ఉండగా, పనోలి అరెస్టు పశ్చిమ బెంగాల్ తోపాటు, యావత్ దేశంలో రాజకీయ వివాదానికి దారితీసింది. బెంగాల్‌లో ప్రతిపక్ష భారతీయ జనతా పార్టీ (బీజేపీ) శర్మిష్ట పనోలి అరెస్టును "సెలెక్టివ్ ఎన్‌ఫోర్స్‌మెంట్"గా అభివర్ణించింది. అంతేకాదు, కోల్‌కతా పోలీసులు తొందరపాటుతో వ్యవహరించారని ఆరోపించింది. అటు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కూడా శర్మిష్ట అరెస్టును తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా తాను శర్మిష్టకు అండగా ఉంటానని కూడా ఆయన వ్యాఖ్యానించారు.

## 'పహల్గాం' దోషులను ఇంకా పట్టుకోలేదు



**ఇంటర్నెట్ డెస్క్:** జమ్మూకశ్మీర్‌లోని పహల్గాం ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయినవారికి ఇప్పటికీ న్యాయం జరగలేదని కాంగ్రెస్ సీనియర్ నేత, రాజ్యసభ సభ్యుడు జైరాం రమేశ్ అన్నారు. అమాయక ప్రజల ప్రాణాలను బలితీసుకున్న ఉగ్రవాదులను ఇంకా పట్టుకోలేదన్నారు. ప్రపంచంలోనే ఎత్తయిన రైల్వే ఆర్చి బ్రిడ్జి చినాబ్ ఉక్కు వంతెనను ప్రధాని మోదీ జాతికి అంకితం చేసేందుకు శుక్రవారం కశ్మీర్‌కు వెళ్లనున్న నేపథ్యంలో జైరాం రమేశ్ 'ఎక్స్' వేదికగా పోస్టు పెట్టారు. పహల్గాం దాడిలో పాల్గొన్న ఇదే ఉగ్రమూక.. 2023 డిసెంబర్‌లో పూంఛ్‌లో, 2024 అక్టోబర్‌లో గుల్‌మార్గ్ ప్రాంతాల్లో జరిగిన ఉగ్రదాడుల్లోనూ పాల్గొన్నట్లు కొన్ని నివేదికలు వెల్లడిస్తున్నాయని పేర్కొన్నారు.

**న్యాయ విద్యార్థిని శర్మిష్ఠ పనౌలీకి మధ్యంతర బెయిల్**

ఏప్రిల్ 22న పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిలో 26 మంది మృతి చెందిన ఘటన యావత్ ప్రపంచాన్ని దిగ్భ్రంతికి గురింది. దీనికి ప్రతీకారంగా ఉగ్రవాదుల పీచమణిచేందుకు భారత సైన్యం ఆపరేషన్ సిందూర్ చేపట్టి పాక్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రవాదుల స్థావరాలను నేలమట్టం చేసిన విషయం తెలిసిందే.

# త్వరలోనే బాలికా రక్షక టీం

**హైదరాబాద్ :** మహిళా శిశు సంక్షేమం కోసం ఎన్నో కొత్త ఆలోచనలకు మేధో మథన సదస్సు ప్రాణం పోసిందని మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. రెండు రోజుల పాటు జరిగిన మేధో మథన సదస్సు ముగింపు సభలో మంత్రి పాల్గొని ప్రసంగించారు. మేధో మథన సదస్సు విజయవంతం అయ్యిందని.. ప్రతీ మూడు నెలలకు ఒకసారి ఇలాంటి సదస్సులు నిర్వహిస్తామని తెలిపారు. జిల్లాల్లో ఇలాంటి సదస్సులు నిర్వహించడం ద్వారా అనుకున్న లక్ష్యాలను చేరుకోవచ్చున్నారు. ఈ సదస్సులో మహిళా శిశు సంక్షేమంపై పనిచేస్తున్న స్వచ్ఛంద సంస్థలు, మేధావులు తమ విలువైన సలహాలు ఇచ్చారని అన్నారు.

మహిళా శిశు సంక్షేమం కోసం నిపుణులతో ఒక అడ్వైజరీ కమిటీ నియమిస్తామని చెప్పారు. వారి సలహాలు సూచనలతో శాఖ ద్వారా అందుతున్న సేవలను మరింత పటిష్టపరుస్తామని వెల్లడించారు. బాలికల రక్షణ కోసం బాలికలతో స్నేహ కమిటీలను ఏర్పాటు చేస్తామనన్నారు. స్వీయ రక్షణ టీంలుగా స్నేహ కమిటీలు పనిచేస్తాయని చెప్పుకొచ్చారు. అంగన్వాడీ టీచర్ల ద్వారా అమ్మాయిలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ అవగాహన కల్పిస్తామన్నారు. మహిళ, బాలికల భద్రత మీద పనిచేసే స్వచ్ఛంద సంస్థలను గుర్తించి అంగన్వాడీలను వారితో అనుసంధానం చేస్తామని అన్నారు. త్వరలో మహిళల హక్కుల మీద పనిచేసే స్వచ్ఛంద సంస్థలతో సమావేశం నిర్వహించి మహిళ భద్రత కోసం పటిష్ట విధానాలను రూపొందిస్తామని మంత్రి తెలిపారు. చాలా చోట్ల ముళ్ళ



పొదల్లో, చెత్తకుప్పల్లో అప్పుడే పుట్టిన బిడ్డలను వదిలేసి వెళుతున్నారని.. చీమలు, కుక్కలు, చెత్త, ముండ్ల మధ్య శిశువుల ప్రాణాలు పోతున్నాయన్నారు. దీన్ని నివారించేందుకు వీలున్న చోట ఊయలలను ఏర్పాటు చేస్తామన్నారు. బిడ్డలను పారేయకుండా.. ఆ ఊయలలో వదిలేస్తే వారి బాధ్యతను తామే స్వీకరిస్తామని అన్నారు. తెలంగాణ ఏర్పాటై 10 సంవత్సరాలైనా ఇప్పటికీ బాల్య వివాహ నిరోధక చట్ట రూల్స్‌ను అడాప్ట్ చేసుకోకపోవడం బాధాకరమన్నారు. త్వరలో రూల్స్‌ను అడాప్ట్ చేసుకుంటామని ప్రకటించారు.

బాల్య వివాహాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. గ్రామ సభల్లో, ఇతర ప్రభుత్వ కార్యక్రమాల్లో బాల్య వివాహల వల్ల జరిగే నష్టాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని మంత్రి తెలిపారు. ఐసీడీఎస్ పథకాలకు తెలంగాణ ప్రాంతంలోనే బీజం పడిందన్నారు. 1972లో మహబూబ్‌నగర్‌లో ఫ్రీడమ్ ఫైటర్ దుర్గాబాయి దేశ్‌ముఖ్ ఐసీడీఎస్ ప్రారంభించారన్నారు. ఆ అనుభవాల ఆధారంగానే దేశవ్యాప్తంగా ఇందిరా గాంధీ ఐసీడీఎస్ స్కీంను విస్తరింపజేశారని తెలిపారు. అంగన్వాడీ సేవలకు ఆరాధ్యులుగా దుర్గాబాయి దేశ్‌ముఖ్, ఇందిరా గాంధీ నిలిచారని చెప్పుకొచ్చారు. వారి ఆదర్శంగా అంగన్వాడీ సేవలను ప్రతి ఇంటికి చేర్చాలన్నారు. ఈ ఏడాది వేయి అంగన్వాడీ కేంద్రాలకు సొంత భవనాలను నిర్మించి ఇస్తామని వెల్లడించారు. జిల్లా కలెక్టర్లతో సమన్వయం చేసి స్థలాలను గుర్తించాలని ఆదేశించారు. అంగన్వాడీ గదుల్లోనే దేశ భవిష్యత్తు ఉందని.. కాబట్టి దేశ భవిష్యత్తును లిఖించేది అంగన్వాడీ సిబ్బంది అని తెలిపారు. కరీంనగర్‌లో ప్రతీ శుక్రవారం అంగన్వాడీ సిబ్బంది గ్రామస్తులతో సమావేశాలు నిర్వహిస్తున్నారన్నారు. అదే విధంగా అన్ని జిల్లాల్లో అమలు చేయాలని ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లల అడ్మిషన్లను , హాజరును పెంచాలని మంత్రి ఆదేశించారు. ఆకాశాన్ని చీల్చుకొని అమ్మాయిలు అంతరిక్షానికి వెళ్లినా భూమి మీద కొన్నిసార్లు రక్షణ కరువవుతుందన్నారు. అందుకే అమ్మాయిల స్వీయ రక్షణ కోసం బాలికా రక్షక టీంలను ఏర్పాటు చేస్తామన్నారు. అమ్మాయిలను వేధిస్తే సంఘ బహిష్కరణకు గురవుతారని హెచ్చరించారు. అమ్మాయిలను ముట్టుకుంటే కఠిన శిక్షలు తప్పవన్నారు. అమ్మాయిల పట్ల చెడుగా ప్రవర్తిస్తే ఇలాంటి శిక్షలు అనుభవించాల్సి వస్తుందో అబ్బాయిలకు అవగాహన కల్పించాలని మంత్రి సీతక్క వెల్లడించారు.

# గులాబీలో దెయ్యాలు మాయమైనట్టేనా

**హైదరాబాద్ :** పార్టీలో ఏం జరుగుతోంది. తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ కుటుంబంలో ఏం జరగబోతోంది. కవిత విషయంలో నెక్స్ ఏంటి.. షోకాజ్ నోటీసులు ఇస్తారా.. ఇవ్వరా.., కవితపై చర్యలు తీసుకుంటారా లేదా.. ఇంతకీ కవిత కొత్త పార్టీ పెడుతుందా.. ఇలా ఎన్నో ప్రశ్నలు .. ఇన్నాళ్లు లక్షలాది మెదళ్లను కదిలిస్తూనే ఉన్నాయి. కానీ తాజాగా జరుగుతున్న పరిణామాలు చూస్తుంటే.. ఈ ప్రశ్నలకు సమాధానం మాత్రం దొరకదనే వాదనలు బలంగా వినిపిస్తున్నాయి. మే 2 వతేదిన బీఆర్ ఎస్ పార్టీ అధినేత, తన తండ్రి కేసీఆర్ కు ఆ పార్టీ ఎమ్మెల్సీ కవిత లేఖరాశారు. మైడియర్ డాడీ అంటూ మొదలుపెట్టి, మీరు అలా మాట్లాడటం బాగుంది, కానీ ఇలా కూడా మాట్లాడవలసింది. బిజెపితో దోస్తీ అనే అనుమానం రాకుండా విమర్శల డోస్ పెంచాల్సింది. అంటూ బిఆర్ఎస్ వరంగల్ రజతోత్సవ సభలో కేసీఆర్ ప్రసంగంపై , పార్టీలో అనుమానాలు , కార్యకర్తలకు జరుగుతున్న అన్యాయంపై లేఖలో వివరిస్తూ తన అసంతృప్తిని వ్యక్తం చేశారు..మే 22వ తేది.. సరిగ్గా లేఖ రాసిన ఇరవైరోజుల తరువాత కవిత రాసిన లేఖ లీకైయ్యింది. మీడియా చేతికి కవిత తండ్రికి రాసిన సీక్రెట్ లేఖ చిక్కింది. ఇంకేముంది వరుస కథనాలతో మీడియా హోరెత్తించింది. పార్టీలో ఇన్నాళ్లు గుట్టుచప్పుడుకాకుండా ఉన్న లోపాలు ఒక్కసారిగా వెలుగులోకి వచ్చాయి. మే 23వ తేది.. అమెరికా పర్యటన తిరుగు ప్రయాణంలో శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకున్న కవిత మీడియాతో మాట్లడారు. తాను రాసిన లేఖ లీక్ పై ప్రశ్నించిన మీడియా సైతం అవక్కాయ్యేలా సొంత పార్టీపై తీవ్ర విమర్శలు చేశారు. తన తండ్రి కేసీఆర్ దేవుడు అంటూ మొదలుపెట్టి, ఆయన చుట్టూ కొన్ని దెయ్యాలున్నాయి, పార్టీ నుండి కోవర్టులను బయటకు పంపాలి. తాను తన తండ్రికి రాసిన లేఖను లీక్ చేసిన వారిపై చర్యలు తీసుకోవాలన్నారు.మే 29వ తేది.. నేను జైలులో ఉన్నప్పుడు బిజెపిలో బిఆర్ ఎస్ విలీనం చేసేందుకు సిద్ధమైయ్యారు. ఆ ప్రయత్నాన్ని నేనే అడ్డుకున్నానంటూ తెలంగాణ రాజకీయాల్లో గ్రానేడ్ పేల్చింది. నా జోలికొస్తే బాగోదు. నాపై విదేశాల నుండి బీఆర్ ఎస్ సోషల్ మీడియా ద్వారా తప్పుడు ప్రచారం చేయిస్తున్నారంటూ మీడియా చిట్ చాట్ లో తీవ్ర పదజాలంతో సొంత పార్టీ నేతల తీరుపై తీవ్ర విమర్శలు చేశారు కవిత. కేసీఆర్ కు నోటీసులు ఇస్తే స్పందించలేదు కానీ, మరో నేతకు నోటీసులు ఇస్తే నానా హంగామా చేస్తారా అంటూ నేరుగా అన్న కేటీఆర్, బావ హరీష్ రావులను టార్గెట్ చేశారు.ఇదే చివరిగా బీఆర్ ఎస్ పార్టీపై కవిత చేసిన విమర్శలు. నేరుగా మీడియా కెమెరాల




ముందు ఓసారి, చిట్ చాట్ పేరుతో మరోసారి సొంత పార్టీలో పరిణామాలపై విరుచుకుపడిన కవిత, ఆ దెయ్యాల వల్లే పార్టీకి తీవ్ర నష్టం జరుగుతుందని ధిక్కార స్వరంతో మాట్లాడిన కవిత. ఆ తరువాత మూడు సార్లు మీడియా సమావేశాల్లో మాట్లాడినా, ఎక్కడా పార్టీ ఊసే తేలేదు. దెయ్యాల విషయం తేల్చాలంటూ ప్రశ్నించలేదు. లేఖ లీకు వీరుల మాటెత్తలేదు. ఇదిలా ఉంటే గతంలో ఎన్నడూ లేనట్లుగా మే 31వ తేది తెలంగాణ జాగృతి నూతన కార్యాలయం ప్రారంభించారు. కేసీఆర్ కు కాళేశ్వరంపై నోటీసులు ఇవ్వడం అంటే తెలంగాణకు నోటీసులు ఇవ్వడమేనంటూ, ఈనెల 4వ తేదిన మహాధర్నాకు పిలుపునిచ్చారు.ఇలా పార్టీపై తీవ్ర ధిక్కార స్వరంతో మే 23వ తేదిన మొ?దలైన కవిత ఎపిసోడ్ కు కేవలం ఆరే ఆరు రోజుల్లో గతనెల 29వ తేదితో బ్రేక్ పడింది. ఈ బ్రేక్ తాత్కాలికమా లేక శాశ్వతమా అనేది క్లారిటీ లేదుకానీ ,ఒక్కటైతే స్పష్టమవుతోందనే వాదనలు వినిపిస్తున్నాయి. అంతన్నారింతన్నారే.. అన్నట్లుగా కవిత వ్యాఖ్యలతో బిఆర్ ఎస్ లో లీకు వీరులపై చర్యలు తీసుకుంటారు, లేదా కవితకు షోకాజ్ ఇస్తారు అనే ప్రచారం జరిగింది. వద్దించేవాడు మనవాడైతే.. బంతిలో చివరిన కూర్చున్నా అన్నీ అందుతాయనే సామతే ఉండేనే ఉంది. అచ్చం ఆ సామెతను తలదన్నేలా ., కవిత ఎపిసోడ్ ముగిసిందనే విమర్శలు వెల్లువెత్తున్నాయి. చిట్ చాట్ లో మాట్లడిన మాటలపై షోకాజ్ ఇవ్వడం సాధ్యం కాకపోవచ్చు. కానీ శంషాబాద్ ఎయిర్ పోర్టు సాక్షిగా మీడియా కెమెరాల ముందు కేసీఆర్ చుట్టూ దెయ్యాలు అంటూ పార్టీ పరువు పోయేలా మాట్లడారు కవిత. కేసీఆర్ ను తప్పుదోవ పట్టిస్తున్నారంటూ అధినేత పార్టీ నడుపుతున్న తీరునే ప్రశ్నించారు. ఇలా పార్టీ లైన్ దాటినా మరి షోకాజ్ ఎందుకు ఇవ్వలేదనేవారు లేకపోలేదు. అదే మరో నేత బిఆర్ ఎస్ కవితలా విమర్శలు చేస్తే పార్టీ నుండి సాగనంపి వారం దాటేది అన్నవారు లేకపోలేదు. బిఆర్ ఎస్ పార్టీలో తన తండ్రి చుట్టూ దెయ్యాలున్నాయి అంటూ మొదలైన కవిత ఆగ్రహం, తెలంగాణ జాగృతి నూతన కార్యాలయం ఏర్పాటుతో వేరు కుంపటి పెట్టడం, కేసీఆర్ కు జాగృతి రెండో కన్ను అనడం, జాగృతీ జిల్లా నేతలతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించడంతో బీఆర్ ఎస్ కు దూరమైయ్యారు.తాజాగా మరో అడుగు ముందుకేసి బీఆర్ ఎస్ బాస్ నోటీసులకు నిరసనగా, బీఆర్ ఎస్ చేయాల్సిన నిరసనలు తాను బుజానకెత్తుకుని, జాగృతి ఆధ్వర్యంలో మహాధర్నాకు పిలుపునివ్వడం చూస్తుంటే, బీఆర్ ఎస్ లో కేసీఆర్ చుట్టూ ఉన్న దెయ్యాలను జాగృతీ మంత్రంతో వదిలించినట్లయ్యిందనే విమర్శలొస్తున్నాయి. సొంత కుంపటి కోసం ఇంత రాద్ధాంతం అవసరమా అనే వాదనలు విపిస్తున్నాయి.

# కాళేశ్వరం ప్రాజెక్టులో ఏం జరగబోతోంది

**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ హయాంలో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు ఒక అద్భుతమైన ఇంజినీరింగ్ ప్రతిభకు నిదర్శనమని చాలామంది భావిస్తారు. అయితే, కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ప్రాజెక్టును అవినీతి, నాణ్యతా లోపాలకు నిలయంగా ఆరోపిస్తోంది. ఈ ప్రాజెక్టు తెలంగాణకు జీవనాడి అని గులాబీ నేతలు అంటుంటే, ఇది మొత్తం అవినీతిమయం అని హస్తం నేతలు విమర్శిస్తున్నారు.కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ బ్యారేజ్ కుంగిపోవడంతో, ప్రాజెక్టు నిర్మాణంలో లోపాలున్నాయని, డిజైన్‌లో తప్పులున్నాయని, అంచనాలు పెంచేశారని, భారీగా అవినీతి జరిగిందన్న ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో, తెలంగాణ ప్రభుత్వం మార్చి 2024లో ఒక జుడిషియల్ కమిషన్‌ను ఏర్పాటు చేసింది. ఏకసభ్య కమిషన్‌గా ఏర్పాటు చేయబడిన దీనికి మాజీ సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పినాకి చంద్ర ఘోష్ అధిపతిగా వ్యవహరిస్తున్నారు.

కాళేశ్వరం ప్రాజెక్టుపై ప్రధాన ఆరోపణలు

మేడిగడ్డ బ్యారేజ్ కుంగిపోవడం, పంపుహౌస్‌లు మునిగిపోవడం వంటి సంఘటనలు ప్రాజెక్టు డిజైన్‌లో, నిర్మాణంలో తీవ్రమైన లోపాలను ఎత్తిచూపుతున్నాయి.

ప్రాజెక్టు అంచనా వ్యయం ప్రారంభంలో వేల కోట్ల రూపాయలు ఉండగా, అది లక్ష కోట్ల రూపాయలకు పైగా పెరిగింది. ఇందులో అవినీతి జరిగిందన్న ఆరోపణలున్నాయి. నిర్మాణ పనుల్లో నాణ్యత లోపాలుఉన్నాయని, తక్కువ నాణ్యత కలిగిన సామగ్రిని ఉపయోగించారన్న ఆరోపణలు కూడా ఉన్నాయి. ప్రాజెక్టు పేరుతో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని, ఇందులో ముఖ్య నేతలకు లబ్ధి చేకూరిందన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.

కాళేశ్వరం ప్రాజెక్టులో కేసీఆర్ పాత్రపై విచారణ

తెలంగాణ ముఖ్యమంత్రిగా కేసీఆర్ ఉన్న సమయంలోనే ఈ కాళేశ్వరం ప్రాజెక్టుకు రూపకల్పన జరిగింది. ఆయనే స్వయంగా ఈ ప్రాజెక్టును ఒక ఇంజినీర్‌గా రూపొందించారన్న ప్రచారం విస్తృతంగా సాగింది. ఈ ప్రాజెక్టు నిర్మాణం సహా అన్ని విషయాల్లో కేసీఆర్ కీలకపాత్ర పోషించారన్నది ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం భావన. మేడిగడ్డ బ్యారేజ్ కుంగిపోవడం, అంచనాల పెంపు, నిధుల్లో అవినీతి వంటి వాటిపై విచారణ జరిపేందుకు కాళేశ్వరం కమిషన్ కేసీఆర్‌కు నోటీసులు జారీ చేసింది.జూన్ 5వ తేదీన విచారణకు హాజరు కావాలని మొదట నోటీసుల్లో పేర్కొంది. అయితే, కేసీఆర్ విజ్ఞప్తి మేరకు కమిషన్ విచారణ తేదీని జూన్ 11కు మార్చింది. ప్రాజెక్టు రూపకల్పన దశ నుండి ప్రాజెక్టు ప్రారంభం వరకు జరిగిన అన్ని అంశాలపై కేసీఆర్‌ను కమిషన్ ప్రశ్నించే అవకాశం ఉంది. ప్రాజెక్టు నిర్ణయాలు, పర్యవేక్షణ వంటి అంశాల్లో ఆయన పాత్రపై ఆరా తీయనుంది.తెలంగాణ ఏర్పడిన తొలి ప్రభుత్వంలో హరీశ్ రావు నీటిపారుదల శాఖ మంత్రిగా పనిచేశారు. ఆయన హయాంలోనే కాళేశ్వరం ప్రాజెక్టు ప్రారంభమైంది. ఈ ప్రాజెక్టు రూపకల్పన, నిర్మాణ పనుల పర్యవేక్షణ, అంచనాల పెంపు, పర్యవేక్షణ లోపాలు, మేడిగడ్డ బ్యారేజ్ కుంగిపోవడం వెనుక గల కారణాలు, నిధుల్లో అవకతవకల ఆరోపణలు వంటి అంశాలపై కాళేశ్వరం కమిషన్ విచారణ జరపనుంది. జూన్ 9వ తేదీన విచారణకు హాజరు కావాలని ఆయనకు నోటీసులు జారీ చేసింది. ప్రాజెక్టు అమలులో మాజీ మంత్రి హరీశ్ రావు పాత్ర, ఆయన నిర్ణయాలు, బాధ్యతలపై కమిషన్ దృష్టి సారించనుంది.కేసీఆర్ తొలి కేబినెట్‌లో ప్రస్తుత బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ ఆర్థిక మంత్రిగా పనిచేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు రూపకల్పన, వ్యయ అంచనాలు, ఆర్థిక శాఖ అనుమతుల జారీ, నిధుల పంపిణీ, బడ్జెట్ కేటాయింపులు, ఆర్థిక అవకతవకలపై ఆరోపణలు వంటి అంశాలపై విచారణకు ఈటల రాజేందర్‌ను కమిషన్ ప్రశ్నించనుంది. జూన్ 6వ తేదీన విచారణకు హాజరు కావాలని కాళేశ్వరం కమిషన్ నోటీసుల్లో పేర్కొంది.కాళేశ్వరం ప్రాజెక్టుపై ఈ విచారణ ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. మాజీ సీఎం కేసీఆర్ కమిషన్ ఎదుట హాజరు కావాలని నిర్ణయించుకోవడం ఇప్పుడు మరింత చర్చకు దారితీసింది.

## పర్యావరణాన్ని కాపాడడానికి కృషి చేయాలి.

-మొదటిపేజీ తరువాయి

సంరక్షించుకోవాలని కోరారు. తమ పిల్లలను ప్రాథమిక ఉన్నత సాంకేతిక విద్యా అందుకునే విధంగా ప్రోత్సహిస్తూ తెలంగాణ రాష్ట్రం ఎడ్యుకేషన్ లో దేశంలోనే నెంబర్ వన్ ఉండే విధంగా ప్రభుత్వం చేస్తున్న చర్యలకు తల్లిదండ్రులు సహకరించాలి.ప్రభుత్వం రూపొందిన ప్రజల సహకారం కావాలి. ఒక కుటుంబంలో ఒక వ్యక్తి చదువుకొని ఎదిగితే ఆ కుటుంబం మొత్తం అభివృద్ధి చెందుతుంది. మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతిక విప్లవం వచ్చింది.ప్రజలకు సౌకర్యాలు పెరిగాయి సాంకేతిక విద్య అందుబాటులోకి వచ్చింది. ప్రపంచ స్థాయి కాంపిటీటివ్ స్కిల్స్ ఉండే ఎడ్యుకేషన్ వచ్చింది. తెలంగాణ ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్, యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ,యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ తీసుకొచ్చాం.తెలంగాణ ప్రభుత్వం టీచర్ల నియామకాలు, బదిలీలు, ప్రమోషన్లు ఇచ్చింది ఇంటిగ్రేటెడ్ గురుకులాలు తెచ్చింది హాస్టల్ మెస్ చార్జీలు, కాస్మొటిక్ చార్జీలు పెంచాం.ఎడ్యుకేషన్ కు మా ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత ఇస్తుంది.తెలంగాణ యావత్ ప్రజలకు విజ్ఞప్తి.. స్కూల్ డ్రాప్ ఔట్స్ లేకుండా సామాజిక బాధ్యతగా అందరు చదువు అందుకునే విధంగా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు మద్దతుగా నిలబడండి.తల్లిదండ్రుల విద్యను అందించేందుకు బాధ్యత గా వ్యవహరించాలి.ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా అందరూ పర్యావరణాన్ని కాపాడడానికి కృషి చేయాలి.కాలుష్యాన్ని నియంత్రణ చేయడానికి మొక్కలు నాటాలి. పర్యావరణం కాపాడడానికి ప్రతి తెలంగాణ బిడ్డ మొక్కలు నాటడం తో పాటు దానిని కాపాడడానికి విధిగా దినచర్య గా తీసుకోవాలి. రాబోయే కాలానికి సమాజానికి మనం అందిస్తున్న భవిషత్ ఆస్తిగా గమనించాలి. లేదంటే భవిషత్ సమాజం క్షమించదు ఆక్సిజన్ పెట్టుకొని పోయే పరిస్థితి వస్తుంది. ఢిల్లి మహా నగరంలో నివసించే పరిస్థితి లేదు హైదరాబాద్ లాంటి మహా నగరాల్లో కాలుష్యం పెరుగుతుంది, మొక్కలు నాటడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. మొక్కలు నాటడానికి హైదరాబాద్ లో 30 లక్షల పైగా మొక్కలు నాటాలని ప్లాన్ చేస్తున్నాం మొక్కలు అందు బాటులో ఉన్నాయి ఎక్కడ ఇబ్బంది లేదు. జహీరాబాద్ ప్రజా ప్రతినిధులు కోరితే వారం రోజుల్లో ఏసీ బస్సు వేస్తాం ప్రయాణికులు ఉపయోగించు కోవాలి.

## అమ్మ పేరుతో మొక్క నాటండి..

**ఢిల్లీ:** వాతావరణ మార్పులపై పోరాటానికి, భవిష్యత్ తరాల పరిరక్షణకు మొక్కలు నాటడమే శరణ్యమని కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. ఇందులో భాగంగా భారతీయ పౌరులందరూ తమ తల్లి పేరుతో ఒక్కో మొక్కను నాటి పర్యావరణ పరిరక్షణకు పాటుపాడాలని పిలుపునిచ్చారు. ప్రపంచ పర్యావరణ పరిరక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం న్యూఢిల్లీ జంతర్ మంతర్‌లోని తన అధికారిక నివాసంలో బండి సంజయ్ మొక్కలు నాటారు. తన కార్యాలయ సిబ్బందితో కూడా మొక్కలు నాటించారు. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. మొక్కల పెంపకం ద్వారా ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా భావించాలని కోరారు బండి సంజయ్ కుమార్. వాతావరణ మార్పులపై పోరాటం చేయాల్సిన అవసరం ఉందని బండి సంజయ్ కుమార్ అన్నారు. అలాగే జీవ వైవిధ్య పరిరక్షణ, భవిష్యత్ తరాలకు హరిత భూమిని అందించేందుకు మనమంతా సామూహిక బాధ్యతగా భావించాలని అభిప్రాయపడ్డారు. అందులో భాగంగా ప్రతి ప్రభుత్వ ఉద్యోగితోపాటు ప్రతీ భారతీయ పౌరుడు 'ఏక్ పేడ్ మాకే నామ్' నినాదంతో తమ తల్లి పేరుతో ఒక్కో మొక్కను నాటాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఉద్ఘాటించారు. తద్వారా పర్యావరణ పరిరక్షణ అనేది ఇంటి నుంచే ప్రారంభమవుతుందని, తల్లుల అనురాగానికి, పోషణకు గుర్తుగా మొక్కలు నాటడం ఒక అర్థవంతమైన నివాళి అవుతుందని బండి సంజయ్ కుమార్ పేర్కొన్నారు.

## పర్యావరణ దినోత్సవ వేళ పదో తరగతి టాపర్లలో కలిసి మొక్కలు నాటిన కిషన్ రెడ్డి



కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఢిల్లీలోని తన అధికార నివాసం (6, అశోకా రోడ్) వద్ద మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పదో తరగతి పరీక్షల్లో టాప్ ప్లేసుల్లో నిలిచిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. వారికి అభినందనలు తెలిపిన మంత్రి, పర్యావరణ పరిరక్షణలో ముందుండాలని సూచించారు. ఈ సందర్భంగా పర్యావరణాన్ని కాపాడడానికి గ్రామస్థాయిలో కృషి చేస్తున్నవారిని కిషన్ రెడ్డి ప్రశంసించారు. ఈ సంవత్సరం ప్రపంచ పర్యావరణ దినోత్సవం ప్లాస్టిక్ కాలుష్యం వ్యతిరేకంగా ప్రజల్లో అవగాహన పెంచడం, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడం, పునర్వినియోగం చేయడం, పునరాలోచించడం వంటి చర్యలపై ఫోకస్ పెట్టింది.

## యువవికాసం లబ్ధిదారుల ఎంపికపైనే ప్రధానంగా చర్చ

-మొదటిపేజీ తరువాయి

లబ్ధి చేకూర్చేలా నిర్ణయాలు తీసుకునే అంశంపై చర్చిస్తున్నారు. అలాగే ఇందిరమ్మ ఇళ్ల పథకంలో మొదటి విడత కింద నియోజకవర్గానికి 3,500 ఇళ్లు ఇచ్చే విషయంపైనా సమావేశంలో చర్చ జరుగుతున్నట్లు సమాచారం.

## రేషన్... పరేషాన్...

-మొదటిపేజీ తరువాయి

గతంలో దొడ్డు బియ్యం ఇచ్చేటప్పుడు ఇంతటి రష్ ఉండేది కాదని రేషన్ దుకాణాల డీలర్లు చెబుతున్నారు. చాలా వరకూ బియ్యాన్ని తీసుకునే వారు కాదని, కొందరు తీసుకున్న బియ్యాన్ని బయట వ్యాపారులకు విక్రయించే వారని చెబుతున్నారు.సన్న బియ్యం కావడంతో... సన్న బియ్యం కావడంతో అందులోనూ ఉచితంగా ఇవ్వడం, ఇంట్లో ఎంత మంది ఉన్నప్పటికీ ఒక్కొక్కరికీ ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం ఇస్తుండటంతో సన్న బియ్యానికి మంచి డిమాండ్ ఏర్పడింది. తెలంగాణలో మొత్తం 90 లక్షలకు పైగా రేషన్ కార్డులున్నాయి. అందులో మూడుకోట్ల మందికి సన్నబియ్యాన్ని తెలంగాణ ప్రభుత్వం అందిస్తుంది. ప్రతినెల రేషన్ దుకాణాలకు రెండు లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని సరఫరా చేస్తుంది. ఎక్కడా బియ్యం కొరత అంటూ లేకుండా చర్యలు తీసుకుంటున్నారు. కొత్త రేషన్ కార్డులు వస్తే మరో ముప్పయి లక్షల మంది లబ్దిదారులు పెరిగే అవకాశముంటున్నారు. ఈ సన్నబియ్యం పథకం కోసం కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు మొత్తం 10,615 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నాయి. అందులో రాష్ట్ర ప్రభుత్వం ఐదు వేలకోట్ల రూపాయలను ఖర్చుచేస్తుంది. అదనంగా ప్రభుత్వం పై మూడు కోట్ల రూపాయలు భారం పడినప్పటికీ గతంలో అరవై శాతం మంది మాత్రమే రేషన్ బియ్యం తీసుకునే వారని, ఇప్పుడు వందశాతం మంది తీసుకోవడం పథకం సూపర్ సక్సెస్ అయిందని చెప్పడానికి ఉదాహరణ అని ప్రభుత్వ వర్గాలు అందనున్నాయి. ఇదే సమయంలో మూడు నెలల పాటు భారీ వర్షాలు, వరదలు ఉంటాయని భావించి మూడు నెలలకు ఒకేసారి సన్న బియ్యం ఇస్తుండటంతో దీనికి డిమాండ్ ఏర్పడింది. అందుకే రేషన్ దుకాణాల వద్దకు క్యూ కడుతున్నారు. అనేక చోట్ల రద్దీ ఎక్కువగా ఉండటంతో బియ్యం తీసుకునేందుకు ఎక్కువ సమయంపడుతుంది.

# సంపాదకీయం

## స్వదేశీ నినాదం దేని కోసం?


"ఆత్మశుద్ధి లేని యాచారమదియేల? భాండశుద్ధి లేని పాకమేల? చిత్తశుద్ధి లేని శివపూజ లేలరా? విశ్వదాభిరామ వినురవేమ". ఏనాడో వేమన చెప్పిన ఈ పద్య తాత్పర్యాన్ని పెడచెవిన పెట్టడమే కాదు, "ఆచరించనిదే ఆడంబర మదియేల, అనుసరిం చనిదే యట్టి ప్రచార మదియేల" అని చెప్పించుకునే స్థితిలో నేతల ప్రవర్తనలున్నవి. ఆపరేషన్ సింధూర్ అనంతరం ఇప్పుడు స్వదేశీ వస్తువుల వినియోగంపై నేతల పెద్దపెద్ద ప్రగల్భాల ప్రసంగాలు వినిపిస్తు న్నాయి. పాపం ఈ ప్రసంగాలు నిజమనుకుని సాధారణ ప్రజానీకం సోషల్ మీడియా ఆయుధాలతో విషప్రచారానికి గురవుతున్నారు. ఈ స్వదేశీ నినాదం వినిపించే నాయకులను అడగవలసిన అనేక ప్రశ్నలు ఉన్నవి. మొట్టమొదటిది, విదేశీ వస్తువులని మన దేశంలోకి ఆహ్వానిస్తున్నది ఎవరు? విదేశీ వస్తువులు మాకు కావాలి అని ఎక్కడైనా పోరాటాలు లేదా అభ్యర్థనలు ప్రజలనుండి జరిగాయా? వస్తు సేవలను వినియోగిస్తున్న వారందరూ స్వదేశానివి వద్దు విదేశీవి మాత్రమే కావాలని ఎక్కడైనా పట్టు బట్టారా? ఇట్లాంటి మౌలిక అంశాలను వదిలిపెట్టి "విదేశీ వస్తువులను బహిష్కరించండి, చివరికి చిన్న చిన్న వినాయకుల విగ్రహాలను కూడా విదేశాల్లో తయారు చేయబడిన వాటిని వినియోగిస్తున్నారు" అంటూ ప్రజలను ముద్దాయిలను చేసే ప్రసంగాలు అర్థరహితమైనవి. చిన్న చిన్న వినాయక విగ్రహాలు కాదు 3300 కోట్ల రూపాయల ప్రాజెక్ట్‌గా చెప్పబడుతున్న సర్దార్ వల్లభాయి పటేల్ విగ్రహాన్ని తయారు చేసింది కూడా విదేశీ సంస్థలేనన్న విషయం ప్రజలకు తెలియదనుకుంటే ఎలా? స్వదేశీ నినాదం కేవలం రాజకీయ లబ్ధి కోసం, ఓట్లు దండుకోవడం కోసం లేదా చైనాను పరోక్షంగా విమర్శించడం కోసం చేసే కుటిల ప్రయత్నాలే తప్ప చిత్తశుద్ధి ఎక్కడా లేదు. నూతన ఆర్థిక విధానాలకు బార్లా తలుపులు తెరిచి, విదేశీ సంస్థలు తమ ఇష్టానుసారం తమ వస్తువులను ప్రపంచ మంతా అమ్ముకోవచ్చని, భారతదేశం అందరికీ ఆహ్వానం పలుకుతున్నదని చెప్పినది ప్రభుత్వాలా లేక ప్రజలా? ఇప్పటికి కూడా ఫారిన్ డైరెక్ట్ ఇన్వెస్ట్‌మెంట్ (ఎఫ్‌డీఐ)దకి అర్రులు చాస్తూ ఆహ్వానిస్తున్నది ప్రజలా, ప్రభుత్వాలా? భారతదేశంలో తయారైన సి విటమిన్ ట్యాబ్లెట్లు కూడా అమెరికా హెచ్చరిస్తే ఇక్కడ అవసరాలను ఏమాత్రం అంచనా వేయకుండా అమెరికాకు ఎగుమతి చేసింది ప్రభుత్వాలా, ప్రజలా? ఈరోజు విదేశీ నిల్వలు దేశాల ఆర్థిక పటిష్టతకు ఆనవాళ్లుగా మారిపోయాయి. ఈవిదేశీ నిల్వల కోసం ఆరాటపడుతున్నది ప్రజలా ప్రభుత్వాలా? "డిపార్ట్మెంట్ అఫ్ కామర్స్" అనుమతిలేనిదే విదేశీ వస్తువుల దిగుమతి జరుగుతుందా? "డైరెక్టర్ జనరల్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్" వారి అనుమతి లేనిదే విదేశీ వస్తువుల దిగుమతిపై నియమ నిబంధనలు రూపొందించ పడుతున్నాయా? వాటి నాణ్యతను అవసరాన్ని ధ్రువీకరిస్తున్నది ఈ డీజీఎఫ్‌టీ కదా? మారిన పరిస్థితుల్లో ఆన్‌లైన్ వ్యాపారాలు పెరగడం వల్ల "అంతర్జాతీయ ఆన్‌లైన్ సప్లింగ్ స్టోర్స్"ని ఏర్పాటు చేసింది భారతదేశ ప్రభుత్వమా లేక ప్రజలా? ఇలాంటి వ్యాపార అభివృద్ధి కోసం "ఇండియా ట్రేడ్ ప్రమోషన్ ఆర్గనైజేషన్" స్థాపించింది మన ప్రభుత్వం కాదా! దీనికోసం"ఎక్స్‌పోర్ట్ ప్రమోషన్ కౌన్సిల్" అనే సంస్థను ఏర్పాటుచేసింది మన ప్రభుత్వమేగా! వీటన్నిటినీ మించి కస్టమ్స్ డిపార్ట్మెంట్ ప్రభుత్వానికి రావాల్సిన నిధుల కోసం ఎక్స్‌పోర్ట్స్ అండ్ ఇంపోర్ట్స్ వ్యవహారాలను చక్కబెట్టడం లేదా? ప్రభుత్వాలు అంతర్జాతీయ ప్రమాణాలను పాటించాల్సిన దుస్థితి ఏర్పడింది. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తమ దేశానికి ఎవరైనా, ఏవైనా వస్తువులను పంపించాలంటే అనేక షరతులు విధిస్తూ, టారిఫ్ పెంచుతూ గెంతులు వేస్తున్నాడు. వాటిని కాదనలేని స్థితిలో చాలా దేశాలతో పాటు భారత్ కూడా ఉన్నది. అనేక వస్తువులను దిగుమతి చేసుకోనిదే పూట గడిచే పరిస్థితి లేని పరస్పర ఆధారిత ఆర్థిక వ్యవస్థలుగా దేశాల పరిస్థితి ఉన్నది. భారత దేశంనుంచి అనేక వస్తువుల మరియు సేవల ఎగుమతి మనం అనుమతించే దిగుమతులపై ఆధారపడి ఉన్నది. చమురు దిగుమతి చేసుకోనిదే దీపం వెలిగే పరిస్థితి లేదు. అది విదేశీ వస్తు కదా అని నిషేదించగలంమా? మేక్ ఇన్ ఇండియా పేరు మీద భారత వాయుసేనకు,మిలిటరీకి ఉపయోగపడే యుద్ధ సామాగ్రిని పదేళ్లలో మనం పెంచుకోవాలని పూనిన ప్రతిజ్ఞలన్నీ ఏమైనట్లు? తాజాగా కూడా రఫెల్ యుద్ధ విమానాల కోసం ఫ్రాన్సుకి దరఖాస్తు పెట్టుకోవాల్సి వచ్చింది? ఇలా చేయమని ప్రజలెవరైనా కోరుతున్నారా? పాలనుండి మొదలు బీఫ్ వరకు, గోధుమల నుండి మొదలు కాటన్ వరకు, పువ్వుల నుండి మొదలు చేపల వరకు అనేక ఆహారపదార్థాలను ఎగుమతి చేస్తున్నాం. అదే సందర్భంలో వ్యవసాయోత్పత్తులను ఉండి మొదలు కర్మాగారాలకు అవసరమయ్యే పారిశ్రామిక ఉత్పత్తులను దిగుమతి చేసు కోవాల్సిన పరిస్థితి కూడా ఉన్నది. సాంకేతికత పెరిగిన తర్వాత చేతివృత్తులు దాదాపు కనుమరుగైపోయాయి. ప్రతీ పనిముట్టు యాంత్రీకరణ ద్వారా తయారవుతుంది.ఆపిల్ కంపెనీ భారతదేశంలో తమ యూనిట్‌ను నెలకొల్పి ఐఫోన్‌లు తయారు చేస్తామని ముందుకు వస్తుంటే అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ బాహాటంగా వ్యతిరేకిస్తూ ఆపిల్ కంపెనీ యాజమాన్యాన్ని బెదిరిస్తున్నాడు. దీనిపై ఇక్కడి అధికారులు ఏ మాత్రం స్పందించక పోవడం దేనికి సంకేతం? అనేక కంపెనీలకు చైనా అమెరికాలు స్థావరంగా ఉన్నవి. అక్కడ పనిచేస్తున్న సాంకేతిక నిపుణులలో అత్యధిక శాతం భారత సంతతియే. మరి అలాంటి నైపుణ్యం గల భారతీయులను ఇక్కడ వినియోగించడానికి తీసుకుంటున్న చర్యలు శూన్యం! ఇక్కడి మేధో సంపత్తి మొత్తం వలసెళ్తూనే ఉన్నది. విద్యా విధానాన్ని సరిదిద్దుకుని, అంతర్జాతీయ విద్యాసంస్థలను ఏర్పాటుచేసి, వృత్తివిద్యాకోర్సులను విపరీతంగా అమలు పరిచి, సహజసంపదను వినిమయ రూపంలోకి మార్చే ప్రయత్నాలు చేయనప్పుడు దేశ ప్రజలకు కావాల్సిన వస్తువులన్నీ ఈ దేశంలోనే తయారయ్యే అవకాశం ఎక్కడుంది! విచిత్రమేమంటే స్వదేశీ నినాదాన్ని సభా వేదికల ద్వారా వినిపించే నాయకులు వినియోగించే కార్ల నుండి కళ్లద్దాలవరకు విదేశాల్లో తయారైతే తప్ప దిక్కులేదు. స్వదేశీ నినాదం భారత ప్రజలను బాగా ఆకర్షిస్తుంది. దీనికి కారణమేమంటే స్వాతంత్రోద్యమంలో పాటించిన ఈ స్వదేశీ నినాదం బాగా సఫలమైంది. అనేక సినిమాలు విదేశీ వస్తు బహిష్కరణ స్వాతంత్రోద్య మకారులు ఏ విధంగా పాటించారో చూపించి భావోద్వేగాలను తట్టిలేపారు. ఈ స్వదేశీ నినాదానికి సంబంధించిన చరిత్రను ఒకసారి గమనిస్తే 1905లోనే ఈ స్వదేశీ నినాదం బెంగాల్ విభజనకు వ్యతిరేకంగా ఉవ్వెత్తున ఎగసిపడింది. ఆ తర్వాత బ్రిటిష్ అణచివేతకు, మొదటి ప్రపంచ యుద్ధ ప్రభావానికి అది సద్దుమణిగింది. 1922లో మహాత్మాగాంధీ ఆధ్వర్యంలో రూపుదిద్దుకున్న సహాయ నిరాకరణ ఉద్యమంలో భాగంగా మళ్లీ ఈ స్వదేశీ నినాదం బహు ప్రాచుర్యంలోకి వచ్చి, విదేశీ వస్తువులన్నింటినీ బహిష్కరించాలని పిలుపునే భారత ప్రజలందరూ పాటించారు. ముఖ్యంగా బ్రిటిష్ వారి నుండి దిగుమతి అయ్యే వస్త్రాలు, లిక్కర్, ఉప్పు వంటివాటిని పూర్తిగా వ్యతిరేకించారు. ఉప్పు తయారీ కోసం ఉప్పు సత్యాగ్రహం అనే పెద్ద ఉద్యమాన్నే గాంధీజీ ఆధ్వర్యంలో చేపట్టాల్సి వచ్చింది. ఆర్థిక స్వయం సమృద్ధి సాధిస్తే దేశం దానంతటదే రాజకీయ స్వేచ్ఛ సాధించే అవకాశం ఉన్నదని నాటి స్వాతంత్ర్య సమరయోధులు భావించి, దానికోసం స్వదేశీ నినాదాన్ని దేశ ప్రాచుర్యంలోకి తీసుకొచ్చారు. స్వదేశంలో అన్ని సమకూరాలంటే యువతకి ప్రత్యామ్నాయ ఉపాధి వృత్తివిద్యా కోర్సుల ద్వారా అందించాలని అప్పటి బ్రిటిష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇప్పుడు ఇంజనీరింగ్ తప్ప ఇతర ఒకేషనల్ కోర్సులు ఏవి ప్రత్యామ్నాయంగా అందుబాటులో లేవు. ప్రభుత్వాలు ఆ వైపు దృష్టి పెట్టడమే లేదు. స్వాతంత్ర్యానంతరం కూడా స్వదేశీ నినాదాన్ని విడిచిపెట్టలేదు. జవహర్‌లాల్ నెహ్రూ ఆధ్వర్యంలో విదేశీ కంపెనీలన్నింటినీ విలీనం చేసి స్వదేశీ సంస్థలుగా ఏర్పాటు చేశారు. ఇనుము, ఉక్కు కర్మాగారాలు, చమురుశుద్ధి కర్మాగారాలు స్థాపించుకోకపోతే మనుగడ అసాధ్యమని భావించి, బ్రిటన్, రష్యా, వెస్ట్ జర్మనీ వంటి దేశాల సహకారంతో మన దేశంలో స్థాపించారు, గనుకనే ఇప్పుడు ఉక్కును ఎగుమతి చేసే దేశాల్లో భారత్ అగ్రగామిగా ఉంది. "మంగళ్ యాన్ మిషన్" సక్సెస్ ఫుల్‌గా ప్రయోగిస్తున్న నేటి భారత్ 1962 నాటి స్వదేశీ విధానంలో నిర్ణయమేనని మర్చిపోకూడదు. దీన్ని బట్టి అర్థమవుతున్నదేమంటే పాలకులు విదేశీ వస్తువులను బహిష్కరించమని ఇవ్వాల్సింది నినాదాలు కాదు, స్వదేశంలో వస్తుత్పత్తులు తయారయ్యే పరిస్థితులు ఏర్పరచాలి, ప్రోత్సహించాలి. తద్వారా విదేశీ వస్తువులు తమంతటవే దిగుమతి కావడం ఆగిపోతాయి. అనేక దేశాలు అంతర్జాతీయ మార్కెట్‌లో ఉన్న అవసరాలను దృష్టిలో పెట్టుకుని తమ దేశంలోని నైపుణ్యాలను వివిధ రూపాల్లో వినియోగించుకుంటూ యువతకు ప్రోత్సాహకాన్ని ఇవ్వడం వలన అత్యంత చౌకగా మరింత నాణ్యత కలిగిన వస్తువులను తయారు చేసి ప్రజలకు అందుబాటులో ఉంచుతున్నారు.

# హైందవ సామ్రాజ్య నిర్మాత శివాజీ



పుణ్యభూమి అయిన భారతావనిలో అనేకానేక దేశ భక్తులు తమ జీవితమే ధర్మంగా, ధర్మ ప్రతిష్టాపనే లక్ష్యంగా, కర్తవ్య పరాయణత్వమే ధ్యేయంగా జీవించి ధన్యులైనారు. వారిలో నిత్య స్మరణీయుడు శివాజీ. శాలివాహన శకం 1596 ఆనంద నామ సంవత్సరం జ్యేష్ఠ శుక్ల త్రయోదశి శనివారం సూర్యోదయాత్ పూర్వం మూడు ఘడియల ముహూర్తాన 1674 జూన్ 6న, చత్రపతి శివాజీ సింహాసనాన్ని అధిష్టించాడు. తద్వారా తొలి స్వరాజ్య సంస్థాపకుడైనాడు. అందుకే జ్యేష్ఠ శుక్ల త్రయోదశిని "హిందూ సామ్రాజ్య దినం"గా జరుపు కుంటారు. నేలకొరిగిన హిందూ ధ్వజాన్ని, మళ్లీ ఉత్తుంగ శిఖరాలలో ఎగురవేసి, మృతప్రాయమై ఉన్న హిందుత్వంలో అమృతాన్ని నింపి, ప్రాణప్రతిష్ట చేసిన మహనీయుడు శివాజీ. అతి సామాన్య బాల్యం, సాహసోపేత యవ్వనం, ప్రదర్శిత ధైర్యం, రాజనీతిజ్ఞత, చతురత, హిందువులలో మేల్కొల్పిన ఆ పూర్ణ దేశభక్తి అజరామరాలు. మహారాష్ట్ర ప్రాంతంలో, యాదవులు స్థాపించిన హిందూ సామ్రాజ్యం, 1307 మార్చి 24 తో ఢిల్లీ సుల్తాను ఖిల్జీ ద్వారా నాశనము చేయబడగా, 350 ఏళ్ళ వరకు మరియొక ఒక హిందూ సామ్రాజ్యమే లేకుండెను. ఔరంగాబాద్ సమీపాన వేరూడ్ గ్రామానికి చెందిన మాలోజీ రావు అహ్మద్ నగర్ సుల్తాన్ నిజాం షాహీ కొలువులో ఉద్యోగియై, శక్తియుక్తులతో పూనా జాగీరును సంపాదించాడు. మొగలులతో యుద్ధం చేస్తూ 1605 లో మరణించాడు. అప్పటికి మాలోజి రావుకు 5ఏళ్ల శహాజి, 3 ఏళ్ల అరిఫ్ జీ కుమారులు ఉండిరి. మాలోజీ తమ్ముడగు విటోజీ వద్ద పెరగగా, నాటి నిజాం షాహీ కొలువులోని సర్దార్ లఖుజీ రావు కూతురు జిజియాబాయితో శహాజీ వివాహం జరిగింది. చిన్నతనంలోనే అత్త వారి ఇంటికి వచ్చిన జియాకు దేశ పరిస్థితులపై పూర్తి అవగాహన కలిగింది. గోవధలు, దేవాలయాలు విగ్రహాల ధ్వంసాలు, ఆస్తుల దోపిడీలు, ఇళ్ల దహనాలు చూశాక ఆమెలో జుగుప్స రేగింది. బాల్యముననే రామాయణ, భారతాది గ్రంథాల పఠనం మూలంగా, విదేశీ పాలన నుండి విముక్తి కలిగి, రామరాజ్య స్థాపన కావాలనే కోరిక ప్రబలమైన నిలిచింది. జిజియాబాయి తండ్రి లఖుజీ రావు కు ముగ్గురు కుమారులు కాగా, వారి పలుకుబడులు నిజాం షాహికి కన్నెర్ర గావించగా, తన రాజధాని యగు దౌలతాబాద్ కు, ఆయన కుమారులను పథకం ప్రకారం పిలిపించి, నలుగురిని 1629 జూలై 25 ఆషాడ పౌర్ణమి నాడు హత్య గావించాడు. శహాజీ మొగలుల వద్ద పనిచేస్తున్న సమయాన, 1630 ఫిబ్రవరి 19వ తేదీన, "భావి హైందవసామ్రాజ్య నిర్మాత" అయిన శివాజీ జన్మించాడు. శహాజీ తన జాగీరు పాలనా నిర్వహణకై, పండితుడు, పాలనాదక్షుడు "దాదాజీ కొండదేవ్" అనే బ్రాహ్మణుని నియమించుకోగా, జిజియాబాయి, కుమారునితో సహా ఆయన పర్యవేక్షణలో ఉండిరి. దాదాజీ కొండదేవ్, శివాజీకి వయసుకు తగ్గ విద్యలు, చక్కని శిక్షణనిచ్చి, పదవ ఏట వివాహం కూడా చేశాడు. వివాహానికి రాలేని తండ్రిని కలవడానికి బెంగళూరు వెళ్ళిన శివాజీకి, తండ్రి బీజాపూర్ ను చూపించగా, తురుష్కుల వల్ల ఉజ్వలమైన విజయనగర సామ్రాజ్యం విధ్వంసం, ఫలితంగా కొల్లగొట్ట బడిన ధనముతో వారు ఆనందంతో తులతూగే సంఘటనలు, హృదయంలో ప్రతిష్ఠితాలైనాయి. శివాజీ స్వాతంత్ర్య భావాలను గ్రహించిన శహాజీ, తన కుమారుని పూనాకు పంపుతూ, శాం రావు రాంఘెకర్ అనే అనుభవజ్ఞుని పీష్వా గా నియమించాడు. దేశభక్తి ఉగ్గుపాలతోనే రంగరించుకున్న శివాజీకి, తల్లి శిక్షణ లోనే రామరాజ్యం వంటి హైందవ సామ్రాజ్యము నిర్మాణం చేయాలని కోరిక స్థిరపడింది. శివాజీ జాగీరు లో రాంఝూ గ్రామపు పటేలు, ఒక స్త్రీని బలత్కారం చేయగా, శివాజీ 1645 జనవరి 28న పటేల్ ను బంధించ, వధించి, కాళ్లు చేతులు నరికించి శిక్షించాడు. అలా క్రమంగా ప్రజల అభిమాన పాత్రుడయ్యాడు. కాశ్మీరం నుండి కావేరి వరకు మధ్యనున్న చాందా గోండు వనం వదిలి, మిగిలిన దేశమంతా తురుష్కుల ఆధీనంలో ఉండెను. దేవగిరి, విజయనగరం రాజ్యాలు స్థాపించాక, రెండుసార్లు శహాజీ చేసిన ప్రయత్నాలు విఫలం కాగా, శివాజీ మిత్రులందరితో భవిష్యత్ సామ్రాజ్య నిర్మాణం కోసం పాటుపడిన దేవాలయం, కొండ గుహ, కీకారణ్యం, ఇసుక తిన్నె లాంటి ప్రదేశాలలో చర్చోప చర్చలు జరిపేవాడు. మొదట బీజాపూర్ సుల్తాన్ చే నిర్లక్ష్యం కాబడిన "కాన" లోయలోని "తోరణ దుర్గాన్ని" జయించి, హిందూ సామ్రాజ్య నిర్మాణానికి తోరణం కట్టాడు. అందు లభించిన నిధితో, తోరణ దుర్గానికి ఎదురుగా ఉన్న "మురుంబ దేవ" గిరి పై, కొత్త కోటను నిర్మించి "రాజ్ గఢ్" అని పేరు పెట్టాడు. తర్వాత "కువారి" కోటను వశం చేసుకున్నాడు. ఇవన్నీ పదహారేళ్ళ ముక్కు పచ్చలారని ప్రాయంలో శివాజీ చేసిన గొప్ప పనులు. తర్వాత "కొండనా కోట"ను తన స్వరాజ్యంలో కలుపు కున్నాడు. "శివరళ", "సుభాను మంగళి" దుర్గాలను వశపరచు కున్నాడు. ఇంతలో 1648 జూలై 25న శహాజీ, వజీరు ముస్తఫా, బాజీ ఘోర్పడెలు సైన్యంతో శహాజీ బంధించాడు. బీజాపూర్ సుల్తాన్ ను శరణు వేయడమా? తండ్రి ప్రాణమా? స్వరాజ్యమా? అనే ప్రశ్నలకు తల్లి జిజియాబాయి, తన మాంగల్యం కన్నా దేశభక్తిని ప్రోత్సహించి సమాధానం లభింప జేసింది. పురంధర కోటలో ఉన్న శివాజీ, కొద్ది సైన్యానికి ఫతేఖాను సైన్యానికి భీకర యుద్ధం జరగగా, శివాజీకే విజయం చేకూరి, చివరకు 1648 ఆగస్టు 8న ఫతేఖాను ఓడింప బడ్డాడు. పురంధర దుర్గంలో ఫతేఖాను, బెంగళూరులో ఫరాదఖాన్ ఓటమి పాలు కాగా, బీజాపూర్ లో శహాజీ కూడా 1649 మే 16న జేష్ఠ లేక పౌర్ణమి నాడు బంధ విముక్తుడైనాడు. 1654 మే 23న బీజాపూర్ సుల్తాన్ మహారాజ్ పంత్ మరణించగా, ఆయన నలుగురు కుమారుల తగవుల కారణంగా, శివాజీ వారిని బంధించి ఉచిత పదవులు కట్టబెట్టి, నేతాజీ పాల్కర్ అనే సర్దార్ ను అధికారిగా నియమించాడు. కృష్ణానది సమీప టావలి అధిపతి దౌలత్ రావు మృతి చెందగా, ఆయనకు సంతానం లేక పోగా, ఆయన భార్య దత్త పుత్రునిగా యశ్వంత రావు కు పదవిని ఇచ్చాడు. ఆయన శివాజీ అధికారానికి ఇష్టపడని కారణాన, 1656 లో యుద్ధంలో ఓడించి స్వరాజ్యంలో కలుపు కున్నాడు. దీనిలో అంతర్భాగంగా కొండ ప్రాంతమైన "రాయగిరి" కోట నే కొన్నాళ్ళకు శివాజీ రాజధానిగా "రాయగడ దుర్గం"గా ఏర్పడింది. 1956 నవంబర్ 2న బీజాపూర్ సుల్తాన్ ఆదిల్ షా చనిపోగా, మొగలు సామ్రాజ్య దక్షిణ సుబేదార్ ఐన, ఔరంగజేబు అనుమతిని పొంది, 1957 ఏప్రిల్ 23న రాజ్యంలో కలుపు కున్నాడు. బీజాపూర్ ప్రాంతంనుండి కోండ్వానా, కొంకణ, దండ రాజపురి, భీమండి, కళ్యాణి, మాహు తదితర కోటలను, పోర్చుగీసు వారి నుండి చోళ ప్రాంతాన్ని చేయించాడు. కటావ్, మయని, అష్టి, ఖరాహడ్, సుపే, కొల్హాపూర్, పనాలిఘడ్,ఎగావ్ తదితర కోటలను జయించాడు. ఔరంగజేబు సలహాదారులైన కార తలబ్ ఖాన్, నామదర్ ఖాన్, ఇనాయత్ ఖాన్, షహిస్త ఖాన్, భావ సింహ, జస్వంత్ సింహ తదితరులను ఓడించాడు. అహ్మద్ నగర్, సూరత్ నగరాలను లూటీ చేశాడు. అలా సాగిన శివాజీ జైత్రయాత్ర ఫలితంగా శాలివాహన శక 1596 ఆనంద నామ సంవత్సర జ్యేష్ఠ శుక్ల త్రయోదశి శనివారం సూర్యోదయాత్పూర్వ మూడు ఘడియల సుముహూర్తాన 1674 జూన్ 6 న సింహాసనాన్ని అధిష్టించాడు. రాజ్యాభిషేక అనంతరం రాజ్యారోహణం జరిగింది. ఆంగ్లేయుల రాయబారి హెన్రీ ఆక్సెండర్ మహారాజుకు ప్రణమిల్లి, 1600 రూపములను కానుకగా సమర్పించాడు. తన రాజ్యానికి అష్ట ప్రధానుల పారశీక నామాలను మార్చి, "సంస్కృత పేర్లు" పెట్టాడు. ప్రభుత్వ యంత్రాంగం సంస్కృతంలోనే సాగాలని రాజ్య వ్యవహార కోశము ను తయారు చేయించాడు. 30 సంవత్సరాలు శివాజీ ఆయన అనుచరులు చూపిన పరాక్రమాలు, కర్తృత్వ శక్తి, త్యాగశీలత, ధ్యేయ నిష్ఠ, హిందువులలో నూతనోత్తేజం నింపి, సార్వభౌమాధికార యుక్త స్వరాజ్యం స్థాపించ బడినది. 50 ఏళ్ల సామ్రాజ్య నిర్మాణ కృషి ఫలితంగా, దేహం పూర్తిగా అలసి పోగా, ఆరోగ్యం క్షీణించి, 1680 ఏప్రిల్ 3న చైత్ర శుక్ల పాడ్యమి నాడు శివాజీ తుది శ్వాస వదిలాడు.

# నీటి పారుదల రంగానికి కెఎల్ రావు ఎనలేని సేవలు




నీటిపారుదల రంగంలో అపర భగీరథుడిగా కీర్తించబడే తెలుగు ప్రజలు గర్వించ దగిన డా. కానూరి లక్ష్మణరావు (జూన్ 6, 1902 – మే 18, 1986) భారత దేశం లోనే గాక ప్రపంచ వ్యాప్తంగా నీటిపారుదల రంగంలో విప్లవాత్మకమైన పనులు చేసిన గొప్ప ఇంజనీరు. మోక్ష గుండం విశ్వేశ్వరయ్య తర్వాత గొప్ప వ్యక్తిగా ఆయన గుర్తింపు పొందారు. 1902 జూలై 14న కృష్ణా జిల్లా కంకిపాడు గ్రామంలో జన్మించిన కె.ఎల్.రావు మద్రాసు విశ్వ విద్యాలయములో ఇంజ నీరింగు (బీ.ఈ) డిగ్రీ పూర్తి చేసి, గిండీ ఇంజనీరింగు కళాశాల నుండి పోస్టుగ్రాడ్యుయేషన్ చేసి, మద్రాసు విశ్వ విద్యాలయం నుండి ఇంజ నీరింగులో మాస్టరు డిగ్రీ (ఎం.ఎస్.సి ఇన్ ఇంజనీరింగ్) పొందిన తొలి వ్యక్తిగా నిలిచారు. చదువు పూర్తయిన తర్వాత విశాఖ జిల్లా బోర్డు అసిస్టెంట్ ఇంజనీరుగా పని చేశారు. తదనంతరం రంగూన్ కూడా ఉద్యోగం చేశారు. కొంత కాలం తర్వాత రావు గారు గిండీ ఇంజనీరింగ్ కళాశాలలో పరిశోధ కుడిగా చేరారు. ఇంగ్లండ్ లోని బర్నింగ్ హెూమ్ విశ్వ విద్యాలయం నుండి 1939 లో డాక్టరేట్ డిగ్రీ పొందారు. కొంత కాలం పాటు ఇంగ్లాండ్ లో ప్రొఫెసర్ గా పనిచేసిన ఆయన 1946లో భారత దేశం తిరిగి వచ్చి మద్రాసు ప్రభుత్వంలో డిజైన్ ఇంజనీర్ గా చేరారు. 1950 – 54 మధ్యకాలంలో భారత ప్రభుత్వంలో చీఫ్ ఇంజనీర్ గా పని చేశారు.ప్రభుత్వంలో ఇంజనీర్ గా పని చేస్తున్న సమయాన, దేశం లోని అనేక నీటిపారుదల ప్రాజెక్టు లకు నమూనాలు తయారు చేశారు.నాగార్జునసాగర్, పులిచింతల, శ్రీశైలం, శ్రీరాంసాగర్ వంటి ఎన్నో సుప్రసిద్ధ నీటిపారుదల పథకాలకు రూపకల్పన చేశారు. గంగా, బ్రహ్మపుత్ర తదితర నదుల వరదల నివారణకై అనేక సూచనలు సలహాలు ఇచ్చారు. అందులో భాగంగానే గాంధీ సాగర్ , జవహర్ సాగర్ రాణాప్రతాప్ సాగర్ వంటి నిర్మాణాలు సిద్ధం చేశారు.నాటి ప్రభుత్వం నాగార్జున సాగర్, భాక్రానంగల్ ప్రాజెక్ట్, హిరాకుడ్ ప్రాజెక్ట్ విషయంలో పిలిపించిన విదేశీ ఇంజనీర్లు కూడా రావు ను సంప్రదించడం ఆయన ప్రతిభకు నిదర్శనం. ఇంజనీరింగ్ విషయాలకు సంబంధించి ఈయన రాసిన "ఇండియాస్ వాటర్ వెల్త్" అనే పుస్తకం నేటి తరాల శాస్త్రవేత్తలకు ప్రామాణిక గ్రంథంగా ఉంది. ఉద్యోగ విరమణ అనంతరం నాటి జాతీయ కాంగ్రెస్ అధ్యక్షులు నీలం సంజీవరెడ్డి పిలుపు మేరకు 1962, 1967 ,1971 లో విజయవాడ నుంచి పార్లమెంటుకు పోటీ చేసి గెలిచారు. నెహ్రూ, శాస్త్రి, ఇందిరా గాంధీ, నేతృత్వంలోని ప్రభుత్వంలో కేంద్ర జలవనరుల శాఖ మంత్రిగా పని చేశారు. కేంద్ర మంత్రిగా ఉన్నప్పుడే గంగా బ్రహ్మపుత్ర నదిలో వర్షాకాలంలో చేరుతున్న నీటిని నిల్వ ఉంచి భారతదేశంలో క్షామ ప్రాంతాలైన మధ్యప్రదేశ్, గుజరాత్, రాజస్థాన్, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు నీటి సౌకర్యం కల్పించే "నేషనల్ వాటర్ గ్రిడ్" పథకానికి రూపకల్పన చేశారు. 1963లో పద్మభూషణ్, రూర్కీ, ఆంధ్రా మరియు జే ఎన్ టీ విశ్వ విద్యాలయాల డాక్టరేట్లు పొందారు, సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఇరిగేషన్ అండ్ పవర్, అలాగే ఆల్ ఇండియా ఇంజనీర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా, ఇంటర్నేషనల్ సొసైటీ ఫర్ సాయిల్ మెకానిక్స్ అండ్ జియోటెక్నికల్ ఇంజనీరింగ్ (ఆసియా) వైస్ ప్రెసిడెంట్ గా, రంగూన్ (బర్మా, ఇప్పుడు మయన్మార్)లో ప్రొఫెసర్‌గా, యునైటెడ్ కింగ్‌డమ్ లో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పని చేశారు. ఇంజనీరుగా చేసిన విశిష్ట సేవలకు గుర్తింపుగా మూడు పర్యాయాలు రాష్ట్రపతి పురస్కా రం లభించింది. ఆయన జ్ఞాపకార్థం పులిచింతల ప్రాజెక్టుకు కె.ఎల్.రావు ప్రాజెక్టు అని నామ కరణము చేయ బడింది. ఒక ఇంజనీరు పేరును ప్రాజెక్టుకు పెట్టడం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో ఇదే ప్రథమం. 1986 మే 18 న 84 సంవత్సరాల వయసులో మృతి చెందారు.

# పర్యావరణాన్ని పరిరక్షిద్దాం పుడమిని కాపాడుదాం

## గ్రీన్ ఇండియా చాలెంజ్ కల్వకుర్తి ఇంచార్జి గూడూరు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి




**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** పర్యావరణాన్ని కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యత అని కల్వకుర్తి గ్రీన్ ఇండియా చాలెంజ్ ఇంచార్జి లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రీన్ ఇండియా చాలెంజ్ వ్యవస్థాపకులు మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్ పిలుపు మేరకు కల్వకుర్తి నియోజకవర్గం,కడ్తాల్ గ్రామపంచాయతీ పరిధిలో కల్వకుర్తి గ్రీన్ ఇండియా ఛాలెంజ్ ఇంచార్జ్ లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి, వన ప్రేమికులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వాతావరణంలో సమ తుల్యతను కాపాడడంలో ప్రతి ఒక్కరు మొక్కలు నాటే కార్యక్రమంలో బాధ్యతగా పాల్గొనాలని కోరారు.తెలంగాణకు హరితహారం మరియు గ్రీన్ ఇండియా చాలెంజ్ కార్యక్రమాల ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా మొక్కలు నాటే కార్యక్రమం యజ్ఞంలా కొనసాగుతుందని అన్నారు.ప్లాస్టిక్ భూతాన్ని తరిమికొట్టి, కాలుష్యాన్ని పారద్రోలి, ప్రకృతి విధ్వంసాన్ని నిర్మూలించాలంటే పర్యావరణాన్ని పరిరక్షించు కోవాలని అందుకుగాను ఆకుపచ్చని తెలంగాణను అభివృద్ధి చెసుకోవాలని అన్నారు. గ్రీన్ ఇండియా చాలెంజ్ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ కోసం నడుం బిగించిన జోగినపల్లి సంతోష్ కుమార్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ లాయక్ అలీ, తెలంగాణ ఉద్యమకారుడు లక్ష్మణా చారి, సిద్ది గారి వెంకటేష్, జల్కం నాగార్జున, మహమ్మద్ ఇర్షాద్,అమృతం పాండు, కొప్పు కృష్ణ, సిద్దిగారి దాసు, పోతగాళ్ల మహేష్,వగ్గు మహేష్,సిద్దిగారి సురేష్, కంబాల శ్రీకాంత్,గురిగళ్ళ కృష్ణ,గంజి చందు,రాయికంటి సురేష్,కరుణాకర్ గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వేసవి శిక్షణా డ్యాన్స్ శిబిరాన్ని సందర్శించి నసుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి






**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి పట్టణ కేంద్రంలోని గత నెలరోజులుగా నిర్వహిస్తున్న ఎల్ ఎన్ శేఖర్ ఎస్ జె డాన్స్ అకాడమీ వేసవి డ్యాన్స్ శిక్షణా శిభిరం ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్-సి.ఓ.ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి, ఈ సందర్భంగా డ్యాన్స్ శిక్షణా శిబిరంలో పిల్లలతో ముచ్చటించి, ప్రదర్శనలు వీక్షించి ముగింపు కార్యక్రమం సందర్భంగా వారికి ఎస్ జె డ్యాన్స్ అకాడమీ సర్టిఫికెట్స్ అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ డాన్స్ మాస్టర్ శేఖర్ ఇంకా ముందు ముందు ఇలాంటి మంచి కార్యక్రమాలు ఇంకా పెద్ద ఎత్తున కొనసాగించాలని,పిల్లలలో ఉన్న సృజనాత్మకతను వెలికి తీసి వారిలో ఉత్తేజాన్ని నింపుతూ ముందుకు సాగాలని తెలియజేశారు.ఎస్ జె డ్యాన్స్ అకాడమీ ఎల్ ఎన్ శేఖర్ మాట్లాడుతూ,ఆహ్వానాన్ని మన్నించి వేసవి డ్యాన్స్ శిక్షణా శిభిరం ముగింపు విచ్చేసిన కార్యక్రమానికి విచ్చేసిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ జె డ్యాన్స్ అకాడమీ మాస్టర్ శేఖర్ తో పాటు,యువజన కాంగ్రెస్ నాయకులు మాలిక్,ఐక్యత ఫౌండేషన్ సభ్యులు యూసఫ్ బాబా,గణేష్,శ్రీపతి,శేఖర్,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గ్రామ ప్రజల ఆధ్వర్యంలో ఆంజనేయస్వామి విగ్రహా ప్రతిష్టాపన మహోత్సవం





**ఆంజనేయ స్వామి ఆశీస్సులతో ప్రజలు పాడి పంటలతో చల్లంగా ఉండాలి**

**ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి మండలం జంగారెడ్డిపల్లి గ్రామంలో ఆంజనేయస్వామి నూతన దేవాలయంలో విగ్రహా ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన తెలంగాణ కాంగ్రెస్ పార్టీ టాస్క్ సి ఓ ఓ ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి, ఈ సందర్భంగా శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమంలో పాల్గొని,స్వామి వారి తీర్థప్రసాదాలు స్వీకరించి,స్వామి వార్ల ఆశీస్సులతో గ్రామస్తులు సుఖ సంతోషాలతో పాడి పంటలతో చల్లగా ఉండాలని కోరుకోవడం జరిగింది.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు,గ్రామస్తులు మాట్లాడుతూ,తమ గ్రామంలో ఆంజనేయ స్వామి నూతన దేవాలయ నిర్మాణంలో బాగంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ని కలిసిన వెంటనే దేవాలయానికి తన వంతు సహకారంగా దాదాపు రూ.5,00,000/-ఐదు లక్షలతో పెయింటింగ్ పనులు పూర్తి చేసి దేవాలయ అభివృద్ధికి సహకారం అందించినందుకు గ్రామస్తులందరి తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ శాలువాతో సత్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ సీనియర్ నాయకులు అల్వాల్ రెడ్డి లింగా రెడ్డి,బన్నె శ్రీధర్, పి.పరమేశ్వర్, ఎల్.తిరుపతయ్య, ఎల్.లాలయ్య, జి.బాలస్వామి,లింగం శ్రీను,బన్నె శ్రీను,బన్నె మల్లయ్య ఎం.బుచ్చిరెడ్డి లతో పాటు ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పలు వివాహా వేడుకలో పాల్గొని నూతన వధూవరులకు ఆశీర్వాదం






**తెలంగాణ టాస్క్ సీ ఓఓ ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి నియోజకవర్గం లోని వివిధ వివాహా శుభకార్యాలలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి, ఈ సందర్భంగా కడ్తాల్ క్యామ రాజేష్ యువజన కాంగ్రెస్ కార్యదర్శి సోదరుడి వివాహా వేడుక తో పాటు, తలకొండపల్లి మండలం ఖానాపూర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తిరుమణి యాదయ్య గౌడ్ కుమార్తె వివాహా వేడుకకు హాజరై.నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమా లలో,మాజీ సర్పంచ్ నరేందర్ గౌడ్, తిరుమణి రాజు గౌడ్,రవి గౌడ్,పిప్పల్ల యాదయ్య,ఎగిరిశెట్టి లింగం,తల్లోజు రఘు లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**అగ్ని ధార న్యూస్ గోపాలపేట వనపర్తి జిల్లా:** గోపాలపేట మండలం పొల్కేపహాడ్ గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ కార్యకర్త పిట్టల రాముడు పిట్టల బొక్కమ్మ గారి కుమారుడి వివాహానికి గురువారం వనపర్తి శాసనసభ్యులు తూడీ మేఘారెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.హిందూ సాంప్రదాయంలో వివాహానికి చాలా ప్రత్యేకత ఉంటుందని నేడు దంపతులయ్యే ప్రతి ఒక్కరు వారి వారి జీవితాల్లో సక్సెస్ సాధించాలని ఎమ్మెల్యే సూచించారు.కార్యక్రమంలో గోపాలపేట సత్య శీలా రెడ్డి, మణిగిల్ల తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుక జీవంతం



**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా:** వనపర్తి జిల్లాలోని స్వచంద సంస్థ అయిన రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఛైర్పర్సన్ చిన్నమ్మ థామస్ ఆహ్వానం మేరకు వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ చిన్నారుల నిలయమైనా జిల్లా బాలా సదన్ లో వర్యావరణ రక్షన కొరకై మొక్కలు నాటించే కార్యక్రమం ను విజవంతంగా చేయించడం జరిగింది. డబ్ల్యావో సూపర్డెంట్ ఆరు దంతి తోనూ చిన్నారులతోనూ బాల సదన్ సూపరడెంట్ ప్రసన్న సంస్థ లోని ఉద్యగస్థ లందరితో కలసి మొక్కలు నాటించడం జరిగింది. దీనిలో పాల్గొన్న వారు కల్పన ,లక్ష్మీ, అరుణ,జ్యోతి,దివ్యభారతి,కన్నన్,అడ్మిన్,కరిష్మా,ముభిన్మరియు సఖి వన్ స్టాప్ సెంటర్ సభ్యులు ఐ సి పి ఎస్ సభ్యులు యాదమ్మ తదితరులు పాల్గొనడం జరిగింది.

## వనపర్తి జిల్లా కేంద్రంలో నిర్మాణంలో ఉన్న పనులపై కలెక్టర్ సమీక్ష .

**త్వరగా పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలి**

**వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి**



**అగ్నిధార న్యూస్ వనపర్తి జిల్లా :** వనపర్తి పట్టణంలో పెండింగ్ లో ఉన్న వివిధ అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం సాయంత్రం కలెక్టర్ తన చాంబర్ లో పట్టణంలోని పెండింగ్ అభివృద్ధి పనులపై మున్సిపల్, పబ్లిక్ హెల్త్ ఇంజనీర్లతో కమిషన్ నిర్వహించారు. పట్టణంలో ఇప్పటికే నిధులు మంజూరై పనులు పెండింగ్ లో ఉన్న వాటిని త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని పబ్లిక్ హెల్త్ ఇంజనీర్లను ఆదేశించారు. కళాభవన్, మినీ ట్యాంక్ బండ్, అమ్మ చెరువు, నల్లచెరువు అభివృద్ధి పనులను త్వరగా చేపట్టాలని సూచించారు. అదేవిధంగా పట్టణంలో చేపట్టాల్సిన డ్రైనేజీలు, చిట్యాల రోడ్డు, అప్పాయిపల్లి రోడ్డు తదితర పనుల పురోగతి పై కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. వాటిని త్వరగా పూర్తిచేసి విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జ్ యాదయ్య, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, పబ్లిక్ హెల్త్ డి ఈ శ్రీనివాస్, ఎ. ఈ తదితరులు సమీక్షలో పాల్గొన్నారు.

## శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహా ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు

**తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్**

**ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్,ఉప్పల వెంకటేష్**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి మండలం లోని జంగారెడ్డిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన హనుమాన్ దేవాలయం మరియు శివాలయంలో నూతన విగ్రహ ప్రతిష్టలో ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది.అనంతరం కల్వకుర్తి పట్టణంలోని పుట్టు చీర కార్యక్రమం పాల్గొని , యంగంపల్లి మాజీ సర్పంచ్ యాదగిరి రెడ్డి నూతన గృహప్రవేశంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు దారమోని గణేష్, పూరి రమేష్ , తలకొండపల్లి మాజీ సర్పంచ్ జ్యోతియ్య , పి ఎ సి ఎస్ డైరెక్టర్ కటికల శేఖర్,అల్లుడు కృష్ణ ,మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# జీ.ఎం కార్యాలయంలో..ప్రపంచ పర్యావరణ దినోత్సవ కార్యక్రమం





**అగ్ని ధార న్యూస్, మందమర్రి మండలం జూన్ 5** మందమర్రి జనరల్ మేనేజర్ కార్యాలయంలో.. ప్రపంచ పర్యావరణ దినోత్సవం కార్యక్రమాన్ని గనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏరియా జనరల్ మేనేజర్ జి.దేవేందర్ హాజరై పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ప్రతి సంవత్సరం జూన్ 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవం జరుపుకుంటున్నామని ప్రపంచవ్యాప్తంగా పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంచేందుకు ప్రకృతిని కాపాడేందుకు ఐక్యరాజ్యసమితి నిర్దేశించిన వివిధ కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా..ఈ దినోత్సవం అత్యంత ప్రాముఖ్యతను సంతరించుకున్నది అని అన్నారు,జీవవైవిధ్య నష్టాన్ని ఆపడానికి, గ్రీన్ హౌస్ వాయు ఉద్గారాలను,వాయు కాలుష్యాన్ని, మరియు ప్లాస్టిక్ వ్యర్థాలను తగ్గించడానికి తద్వారా.. పర్యావరణాన్ని పునరుద్ధరించడానికి చేపట్టవలసిన అత్యవసర చర్యల యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తుందని,మనం పర్యావరణ పరిరక్షణ పట్ల మన సమిష్టి బాధ్యతను గుర్తు చేసుకునే రోజుగా పాటిస్తున్నామని అన్నారు.కేంద్ర బొగ్గు గనుల మంత్రిత్వ శాఖ వారి ఆదేశాల మేరకు పర్యావరణ పరిరక్షణ అవశ్యకత పై ప్రజలకు అవగాహన కల్పించేందుకు మిషన్ లైఫ్(లైఫ్ స్టైల్ ఫర్ ఎన్విరాన్మెంట్) కార్యకలాపాలను చేపట్టడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో.. భాగంగా వృక్షారూపణ అభియాన్ 2025- ఏక్ పేడ్ మా కే నామ్ కార్యక్రమంలో భాగంగా సామూహిక చెట్ల పెంపకం. ప్లాస్టిక్ వినియోగాన్ని ముఖ్యంగా ఒక్కసారి వారి పారేసే వస్తువులు మరియు ప్లాస్టిక్ వ్యర్థాలను పూర్తిగా తగ్గించడం. బయోడిగ్రేడబుల్ ప్లాస్టిక్ వస్తువులు,ప్రత్యామ్నాయ పర్యావరణ అనుకూల ఉత్పత్తుల వినియోగాన్ని ప్రోత్సహించడం జరుగుతుందని అన్నారు. ప్లాస్టిక్ సంచులకు బదులుగా కాటన్ లేదా జనపనార సంచులను వాడటం. ప్లాస్టిక్ ప్లేట్లు గ్లాసులకు బదులు కాగితపు వస్తువులను వాడటం. సాధ్యమైనంతవరకు ప్లాస్టిక్ బాటిల్ల వినియోగం తగ్గించి స్టీల్ బాటిల్లను వినియోగించడం. పదార్థాలని నిలువ ఉంచుకునేందుకు ప్లాస్టిక్ డబ్బాలకు బదులుగా గాజు లేదా స్టీల్ డబ్బాలను వాడటం. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ.. ఆరోగ్యకరమైన జీవనశైలిని అవలంబించడం లాంటివి చేయడం వలన జరుపుకుంటున్న ప్రపంచ పర్యావరణ దినోత్సవంతో సుస్థిరమైన పర్యావరణ విధానాలకు మద్దతు ఇవ్వడానికి మరియు పర్యావరణ సారధ్య సంస్కృతిని పెంపొందించడానికి కట్టుబడి ఉంటామని మనమంతా కలిసి పర్యావరణహిత నికి కృషి చేస్తేనే రాబోయే తరాలకు ఆరోగ్యకరమైన మరియు మరింత సుస్థిరమైన భవిష్యత్తును అందించగలుగుతామన్నారు. ఈ కార్యక్రమంలో.. ఎస్.ఓ.టు జి.ఎం విజయ ప్రసాద్, ఏఐటీయూసీ మందమర్రి బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, ఎన్విరాన్మెంటల్ సెల్ అధికారి వెంకటరెడ్డి ఫారెస్ట్ అధికారి రమణారెడ్డి,డివైపిఎం మైత్రేయ బందు.జి.ఎం కార్యాలయ ఉన్నతాధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో.. వన మహోత్సవ కార్యక్రమం..




**అగ్ని ధార న్యూస్, మందమర్రి మండలం జూన్ 5** ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని 100 రోజుల ప్రణాళికలో భాగంగా..ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని,వన మహోత్సవం కార్యక్రమాన్ని వార్డ్ నెంబర్ మూడు లోని వైకుంఠదామంలో.. మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టడం జరిగింది.అనంతరం మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ...మన భూమి నేడు తీవ్రమైన పర్యావరణ సమస్యలు ఎదుర్కొంటుంది,గాలి కాలుష్యం,నీటి మురికితనం ప్లాస్టిక్ వ్యర్థాలు,అటవీ నాశనం,వాతావరణ మార్పులు,ఇవన్నీ మానవాళి భవిష్యత్తును ప్రశ్నార్థకంగా మార్చుతున్నాయి. ఈ నేపథ్యంలో..ప్రతి ఒక్కరూ,తమ భాగస్వామ్యాన్ని నిబద్ధతగా నిర్వహించాలి.ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి,ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, పునర్వినియోగ పదార్థాలను వినియోగాన్ని ప్రోత్సహించడం వంటివి చేయాలి.ప్రకృతిని పరిరక్షించడం అంటే మన జీవితాన్ని పరిరక్షించడం, పర్యావరణ పరిరక్షణ మన బాధ్యత మాత్రమే కాదు భవిష్యత్ తరాలకు మనం అందించే బహుమతి కూడా..ఈ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్రజలందరూ పచ్చదనం,పరిశుభ్రత మరియు ప్రకృతి పరిరక్షణ పై కట్టుబాటు కలిగి చర్యలు తీసుకోవాలని కోరడమైనది. ఇట్టి కార్యక్రమంలో.. మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు,రెవెన్యూ ఆఫీసర్ పి.కృష్ణ ప్రసాద్ సానిటరీ ఇన్స్పెక్టర్ వి.శ్యాంసుందర్,సీనియర్ అసిస్టెంట్లు డి.లక్ష్మీ రాజు,ఏ.రాణి,రెవెన్యూ ఇన్స్పెక్టర్ బి. శ్రీనివాస్,జూనియర్ అసిస్టెంట్లు ఏన్. రాజకుమార్,ఈ. వసంత్,హెల్త్ అసిస్టెంట్ ఎం.ఏ.సమీర్,24 వార్డుల వార్డు ఆఫీసర్లు,బిల్ కలెక్టర్లు ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ ఎం గోపికృష్ణ,ఇన్చార్జి టౌన్ మిషన్ కోఆర్డినేటర్ ఏ. రఘురాం,డేటా ప్రాసెసింగ్ ఆఫీసర్ బి. శ్యాంబాబు,ఎం.ఐ.ఎస్ ఆపరేటర్ ఈ.కుమార్ మెప్మా సిబ్బంది 24 వార్డుల రిసోర్స్ పర్సన్లు,దితర మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.


# జీ.ఎం కార్యాలయంలో..ప్రపంచ పర్యావరణ దినోత్సవ కార్యక్రమం




**అగ్ని ధార న్యూస్, మందమర్రి మండలం జూన్ 5** మందమర్రి జనరల్ మేనేజర్ కార్యాలయంలో.. ప్రపంచ పర్యావరణ దినోత్సవం కార్యక్రమాన్ని గనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏరియా జనరల్ మేనేజర్ జి.దేవేందర్ హాజరై పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ప్రతి సంవత్సరం జూన్ 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవం జరుపుకుంటున్నామని ప్రపంచవ్యాప్తంగా పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంచేందుకు ప్రకృతిని కాపాడేందుకు ఐక్యరాజ్యసమితి నిర్దేశించిన వివిధ కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా..ఈ దినోత్సవం అత్యంత ప్రాముఖ్యతను సంతరించుకున్నది అని అన్నారు,జీవవైవిధ్య నష్టాన్ని ఆపడానికి, గ్రీన్ హౌస్ వాయు ఉద్గారాలను,వాయు కాలుష్యాన్ని, మరియు ప్లాస్టిక్ వ్యర్థాలను తగ్గించడానికి తద్వారా.. పర్యావరణాన్ని పునరుద్ధరించడానికి చేపట్టవలసిన అత్యవసర చర్యల యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తుందని,మనం పర్యావరణ పరిరక్షణ పట్ల మన సమిష్టి బాధ్యతను గుర్తు చేసుకునే రోజుగా పాటిస్తున్నామని అన్నారు.కేంద్ర బొగ్గు గనుల మంత్రిత్వ శాఖ వారి ఆదేశాల మేరకు పర్యావరణ పరిరక్షణ అవశ్యకత పై ప్రజలకు అవగాహన కల్పించేందుకు మిషన్ లైఫ్(లైఫ్ స్టైల్ ఫర్ ఎన్విరాన్మెంట్) కార్యకలాపాలను చేపట్టడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో.. భాగంగా వృక్షారూపణ అభియాన్ 2025- ఏక్ పేడ్ మా కే నామ్ కార్యక్రమంలో భాగంగా సామూహిక చెట్ల పెంపకం. ప్లాస్టిక్ వినియోగాన్ని ముఖ్యంగా ఒక్కసారి వారి పారేసే వస్తువులు మరియు ప్లాస్టిక్ వ్యర్థాలను పూర్తిగా తగ్గించడం. బయోడిగ్రేడబుల్ ప్లాస్టిక్ వస్తువులు,ప్రత్యామ్నాయ పర్యావరణ అనుకూల ఉత్పత్తుల వినియోగాన్ని ప్రోత్సహించడం జరుగుతుందని అన్నారు. ప్లాస్టిక్ సంచులకు బదులుగా కాటన్ లేదా జనపనార సంచులను వాడటం. ప్లాస్టిక్ ప్లేట్లు గ్లాసులకు బదులు కాగితపు వస్తువులను వాడటం. సాధ్యమైనంతవరకు ప్లాస్టిక్ బాటిల్ల వినియోగం తగ్గించి స్టీల్ బాటిల్లను వినియోగించడం. పదార్థాలని నిలువ ఉంచుకునేందుకు ప్లాస్టిక్ డబ్బాలకు బదులుగా గాజు లేదా స్టీల్ డబ్బాలను వాడటం. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ.. ఆరోగ్యకరమైన జీవనశైలిని అవలంబించడం లాంటివి చేయడం వలన జరుపుకుంటున్న ప్రపంచ పర్యావరణ దినోత్సవంతో సుస్థిరమైన పర్యావరణ విధానాలకు మద్దతు ఇవ్వడానికి మరియు పర్యావరణ సారధ్య సంస్కృతిని పెంపొందించడానికి కట్టుబడి ఉంటామని మనమంతా కలిసి పర్యావరణహిత నికి కృషి చేస్తేనే రాబోయే తరాలకు ఆరోగ్యకరమైన మరియు మరింత సుస్థిరమైన భవిష్యత్తును అందించగలుగుతామన్నారు. ఈ కార్యక్రమంలో.. ఎస్.ఓ.టు జి.ఎం విజయ ప్రసాద్, ఏఐటీయూసీ మందమర్రి బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, ఎన్విరాన్మెంటల్ సెల్ అధికారి వెంకటరెడ్డి ఫారెస్ట్ అధికారి రమణారెడ్డి,డివైపిఎం మైత్రేయ బందు.జి.ఎం కార్యాలయ ఉన్నతాధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.


## విగ్రహా ప్రతిష్టాపన మహొత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** నాగర్ కర్నూలు జిల్లా కల్వకుర్తి మండలం జంగారెడ్డి పల్లి గ్రామంలో ఆంజనేయ స్వామి నూతన దేవాలయంలో విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి స్వామివారి ఆశీస్సులు గ్రామస్తులకు ఉండాలని పాడిపంటలతో సుఖ సంతోషాలతో ఉండాలని సందర్భంగా కోరుకున్నారు అనంతరం ఆలయ కమిటీ నిర్వాహకులు శాలువాతో ఘనంగా సన్మానించారు అనంతరం కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలో 11వ వార్డు మాజీ కౌన్సిలర్ రవీందర్ రెడ్డి వాళ్ళ బామ్మర్ది వివాహ వేడుకల్లో పాల్గొన్నారు అదేవిధంగా యంగంపల్లి గ్రామ మాజీ సర్పంచ్ యాదిరెడ్డి నూతన గృహప్రవేశంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో , మాజీ వైస్ ఎంపీపీ గోవర్ధన్ గుప్తా రామకృష్ణ మరియు బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వివాహా వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులకు ఆశీర్వదం

తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి నియోజకవర్గంలోని తలకొండపల్లి మండలం, కడ్తాల్ మండలలలోనీ వివిధ వివాహా వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, కార్యక్రమం లో, ప్రజా ప్రతినిధులు,కార్యకర్తలు,యువసేన నాయకులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వివాహా వేడుకలో పాల్గొని వధూవరులకు ఆశీర్వదం

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దోకూరి ప్రభాకర్ రెడ్డి



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండపల్లి మండలం ఖానాపూర్ గ్రామానికీ చెందిన సింగల్ విండో డైరెక్టర్ యాదయ్య గౌడ్ కూతురి వివాహంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దోకూరి ప్రభాకర్ రెడ్డి, వారితోపాటు బోల యాదగిరి, బయ్య రవికుమార్, తుడుం శ్రీరాములు, మండల యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాజేందర్ నాయక్, మరియు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళుతున్న అధికారికి ఘన సన్మానం




**అగ్ని ధార న్యూస్, మందమర్రి మండలం జూన్ 5** మందమర్రి ఏరియ,జనరల్ మేనేజర్ కార్యాలయంలోని, కాన్ఫరెన్స్ హాల్లో లో జి.ఎం జి.దేవేందర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో..మందమర్రి ఏరియా లో ని జి.ఎం కార్యాలయంలో ఏరియా ఐ ఈ డి డీ జీ ఎం గా విధులు నిర్వహించినపీ.రాజన్న మందమర్రి ఏరియా నుండి శ్రీరాంపూర్ ఏరియాకు బదిలీపై వెళ్తున్న సందర్భంగా మందమర్రి ఏరియ జనరల్ మేనేజర్ జి.ఎం జి.దేవేందర్ మరియు ఉన్నతాధికారులు జ్ఞాపికను అందజేసి, శాలువా కప్పి, ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జి.ఎం మాట్లాడుతూ...ప్రతి ఒక్క అధికారి ఉన్న స్థలము నుండి వేరొక స్థలంలోకి బదిలీపై వెళ్లడం అనివార్యం అని అన్నారు, ఈ సందర్భంగా పీ రాజన్న మందమర్రి ఏరియాకు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఓ.టు జి.ఎం విజయ్ ప్రసాద్,ఏరియా ఈ ఎం వెంకటరమణ, పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్,ఏరియా సేఫ్టీ ఆఫీసర్ రవీందర్ జనరల్ మేనేజర్ కార్యాలయం మరియు అన్ని గనుల,అన్ని డిపార్ట్మెంట్ల హెచ్.ఓ.డి లు, అధికారులు, పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ వాడకాన్ని మానేద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం

**కోరుట్ల :** ప్లాస్టిక్ వాడకాన్ని మానేద్దాం, పర్యావరణాన్ని కాపాడుదాం అని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే ప్రమోద్ అన్నారు.గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని కోరుట్ల పట్టణంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె ప్రమోద్ కుమార్ హాజరై మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత, ఆరోగ్యకరమైన పర్యావరణం, ప్రజా ఆరోగ్యనీ మధ్య ఉన్న ముఖ్యమైన సంబంధాన్ని ఈ సందర్భంగా చెప్పారు. "పరిశుభ్రమైన, సురక్షితమైన, స్థిరమైన వాతావరణం మంచి ఆరోగ్యానికి పునాది." పర్యావరణ కాలుష్యం, అటవీ నిర్మూలన మరియు వాతావరణ మార్పు మన అభివృద్ధికి ఆటంకం కలిగిస్తున్నాయిన్నారు. ప్లాస్టిక్ కాలుష్యం తీవ్రమైన పర్యావరణ, ప్రజారోగ్యానికి హాని కలిగిస్తుందని, సులభ విధానాలకు అలవాటు పడి, ప్లాస్టిక్ క్యారి బ్యాగులు, డిస్పోజల్ ప్లేట్స్, డిస్పొ గ్లాసులు, లాంటి వివిధ ప్లాస్టిక్ తయారీలను విచ్చలవిడిగా వాడి, బయట పారేయడం వల్ల, అవి జీర్ణం కాక నేల యొక్క సారాన్ని , నీరు ఇంకే స్వభావాన్ని తగ్గిస్తుందని ఆన్నారు. అంతేకాకుండా జలాశయం లో చేరి అందులో నివసించే జీవుల శరీరాల్లో కి, తద్వారా మనశరీరంలో కూడా సూక్ష్మ ప్లాస్టిక్ చేరి, క్యాన్సర్, నాడీ సంబంధ వ్యాధులు, మానసిక వ్యాధులు వంటి అనేక ఆరోగ్య సమస్యలను కలిగిస్తున్నాయిని, వీటివల్ల పర్యావరణ సమతుల్యానికి తీవ్రఆటంకం కలుగుచున్నది. 120 మైక్రన్లకంటే తక్కువ మందం ఉన్న ప్లాస్టిక్లను మాత్రమే అంతకన్నా ఎక్కువ మైక్రాన్లు ఉన్నా ప్లాస్టిక్ కవర్లను ఎట్టి పరిస్తితుల్లో వాడకూడదన్నారు.సహజ వనరులను ఆచితూచి వాడుకోవలెను,ఎట్టి పరిస్థితిలో అనవసరంగా, విచ్చలవిడిగా




వినియోగించరాదు భవిష్యత్ తరాలకు ఆరోగ్యవంతమైన పర్యావరణాన్ని అందించడం మనందరి బాధ్యత ఆని అందుకు ఈ క్షణం నుండి అందరం నడుంబిగించాలన్నారు. మార్కెట్ కు వెళ్లేటప్పుడు సంచి, జ్యూట్ బ్యాగు, మటన్ షాపు వెళ్లేటప్పుడు కచ్చితంగా టిఫిన్ బాక్స్ తీసుకుని వెళ్లి,ప్లాస్టిక్ వాడకాన్ని అదుపుచేయాలని, నీటిని పొదుపుగా వాడుకోవాలని, విద్యుత్తును అనవసరంగా వినియోగిం చవద్దన్నారు. మొక్కలు నాటడం మొక్కలను పరిరక్షించడం మనందరి బాధ్యత తద్వారా వాతావరణ సమ తుల్యానికి సహకరించిన అదుపు చేసిన వాళ్ళమౌతామని, దేశ రాజధాని అయిన డిల్లి లాంటి మెట్రోపాలిటన్ సిటీలో, తీవ్రమైన వాతావరణ కాలుష్యం వల్ల పాఠశాల కు సెలవు ప్రకటించే పరిస్థితులు ఏర్పడుచున్నవని, అక్కడ ఒకరోజు సరి సంఖ్య మరొక రోజు బేసి సంఖ్య నంబర్ ప్లేట్ ఉన్న వాహనాలను మాత్రమే అనుమతించి, కాలుష్యాన్ని అదుపు చేయడం జరుగుతుంది. అక్కడ ఆక్సిజన్ క్లబ్స్ కూడా ఏర్పాటు చేయడం జరుగుతున్నదన్నారు. అలాంటి పరిస్థితి రాకుండా జాగ్రత్త పడటం మనందరి బాధ్యత అన్నారు . ఈ కార్యక్రమంలో జిల్లా యన్.సి.డి. ప్రోగ్రాం అధికారి డా.అర్చన, , కథలాపూర్, అంబారిపేట్, ఐలాపూర్ ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల వైద్యాధికారులు డా. సిందుజా, డా. రచన,డా.సమీనా, కోరుట్ల ఏరియా ఆసుపత్రి సుపరిండేంట్ డా. సునీత, వైద్యులు, పర్యవేక్షకులు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, జిల్లా వైద్యాధికారులు ,సిబ్బంది శ్రీధర్,భూమేశ్వర్, శంకర్, సీనియర్ ఫార్మసీ సూపర్వైజర్ ఉదయ ప్రసాద్, ధనుంజయ్ భూషణ్, వెంకట్ రమణ ఇందీవర శ్యాం,యన్.సి.డి.కోర్డినేటర్ శ్యాం, గర్భిణీలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# రైతు మహోత్సవం కార్యక్రమంలో రైతులు పెద్ద మొత్తంలో భాగస్వాములు కావాలి

**హుస్నాబాద్ :** రైతు మహోత్సవం కార్యక్రమంలో రైతులు పెద్ద మొత్తంలో భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి పిలుపునిచ్చారు నేటి నుండి 7, 8 తేదీలలో రైతు మహోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించే ఉస్నాబాద్ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీనిలో చేస్తున్న ఏర్పాట్లను గురువారం జిల్లా కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. సిద్దిపేట జిల్లానే కాకుండా కరీంనగర్, హనుమకొండ, జనగామ జిల్లాల నుండి రైతులను ఈ కార్యక్రమానికి తీసుకువచ్చి సాంకేతిక పరికరాలు, పరిజ్ఞానం, సాంకేతికత కూడిన వ్యవసాయం ఏ విధంగా చేయాలి, వాణిజ్య పంటలు ఏ విధంగా ఉంటాయి. ఆయిల్ ఫామ్ పంటలు పండించడం ఎలా అనేవి వర్క్ షాప్స్, డెమో ద్వారా రైతులకు వివరించడం జరుగుతుందని అన్నారు. ఇలా రైతులే కాకుండా ఫార్మర్స్ ప్రొడ్యూసింగ్ ఆర్గనైజేషన్స్, శాస్త్రవేత్తలు, వ్యవసాయ కాలేజీల నుండి ప్రొఫెసర్స్, వివిధ వ్యవసాయ సంబంధిత కంపెనీల ప్రతినిధులు, వ్యవసాయ, ఉద్యానవన, పట్టు పరిశ్రమ, పశు సంవర్ధక శాఖల అధికారులందరూ ఇందులో భాగస్వాములు అవుతున్నారన్నారు. మూడు రోజుల కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు వ్యవసాయ విస్తరణ అధికారుల ద్వారా రైతు వేదిక క్లస్టర్ల నుండి జిల్లాలోని అన్ని రైతు వేదికల ద్వారా రైతులను మొబలైజ్ చేసి 6,7,8 తేదీలలో నిర్వహించే ఈ కార్యక్రమానికి బస్సుల ద్వారా రైతులను తీసుకురావడనికి ఏర్పాట్లు చేస్తున్నాము. అదేవిధంగా ఇక్కడ 134 స్టాల్స్ ను ఏర్పాటు చేస్తున్నాము. 6, 7, 8 తేదీలలో రైతులు రాగానే వాటిని సందర్శించి అవగాహన పెంచుకొని, ఫామ్ మెకానైజేషన్ కు సంబంధించిన పరికరాలను ఏర్పాటు చేయడం జరిగింది. లేటెస్ట్ టెక్నాలజీ పై రైతులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. 1000 నుండి 1500 మంది రైతులు సౌకర్యం వంతంగా కూర్చునే సీటింగ్, ఎల్ఈడి స్క్రీన్స్, కూలర్లు మరియు ఏసీ సౌకర్యంతో ప్రత్యేకంగా సిద్ధం చేసిన రైన్ ప్రూఫ్ జర్మన్ హాంగర్ టెంట్ లో ప్రతి అరగంటకు ఒక సెక్షన్ చొప్పున వర్క్ షాప్ నిర్వహించి వ్యవసాయ సంబంధిత వివిధ అంశాల పైన ఆయా నిపుణులతో వర్క్ షాప్ నిర్వహించడం జరుగుతుందన్నారు.



రైతులకు డెమో చూపించడం వారికి అర్థమయ్యే రీతిలో చెప్పడం జరుగుతుందని, రైతులకు త్రాగునీరు, మరుగుదొడ్డి, మధ్యాహ్న భోజనం సౌకర్యం ఏర్పాటు చేయడం జరిగిందని, వేల మంది రైతులు మరియు ఇతరులు ఈ కార్యక్రమానికి వస్తున్నందున ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బంది కలగకుండా పోలీస్ శాఖకు సూచనలు ఇవ్వడం జరిగింది. విద్యుత్ సరఫరా లో సమస్య రాకుండా విద్యుత్ శాఖ వారికి, ముందస్తు జాగ్రత్తల కోసం ఫైర్ సర్వీస్ వారికి, త్రాగునీరు కోసం ఆర్డబ్ల్యూఎస్ వారికి, శానిటేషన్ పనుల కోసం మున్సిపాలిటీ, ప్లాస్టిక్ నియంత్రణ కొరకు స్టీల్ ప్లేట్లు మరియు స్టీల్ ప్లేట్లను ఏర్పాటుకు పంచాయతీ సిబ్బందికి, భోజనాల కోసం డిఆర్డిఏ ను ఆదేశించడం జరిగిందన్నారు. ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికార యంత్రాంగం అందరూ ఈ కార్యక్రమానికి సహకరించి రైతులకు మేలు జరిగేలా చూడాలన్నారు. నాటి నుండి 4500 మంది రైతులతో పాటుగా శాస్త్రవేత్తలు, తదితరులు మొత్తం 6500 మంది పాల్గొంటారని, ఏడవ తేదీ నాడు 4,000 మంది, 8 తేదీ నాడు 4000 మందిని అంచనా వేస్తున్నామని, ఈ కార్యక్రమానికి ఇప్పటికే రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లు ముఖ్య అతిథులుగా వస్తున్నారని వారితోపాటు ఇతర ప్రజా ప్రతినిధులను కూడా వ్యక్తిగతంగా ఆహ్వానం పలికామని వారి వీలును బట్టి వచ్చే అవకాశం ఉందని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి, జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ అబ్దుల్ హమీద్, హుస్నాబాద్ ఆర్డిఓ రామ్మూర్తి, హుస్నాబాద్ ఏసీపి, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, వ్యవసాయ శాఖ జయింట్ డైరెక్టర్, జిల్లా మార్కెటింగ్ అధికారి నాగరాజు సంబంధిత శాఖల ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర ఆరోగ్య శిబిరాలను వినియోగించుకోవాలి

### జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్

**జగిత్యాల :** సమగ్ర ఆరోగ్య శిబిరాలను ప్రజలు వినియోగించుకోవాలని జగిత్యాల జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ఎన్. శ్రీనివాస్ అన్నారు.. గురువారం జగిత్యాల కొత్త బస్టాండు ప్రాంతాల్లోని కార్మికుల అడ్డాలో



సమీకృత ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు.. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది హెచ్ఐవి ,టీబి, మధుమేహం,రక్తపోటు పరీక్షలను నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ఎన్. శ్రీనివాస్ హాజరై మాట్లాడారు.కార్మికులు తమ ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వహించవద్దని తరచు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.. దీర్ఘకాల వ్యాధులకు మందులు వాడాలని సూచించారు.. సమీకృత ఆరోగ్య శిబిరంలో హెచ్ఐవి, సిఫిలిస్ ,క్షయ వ్యాధి, తోపాటు అసంక్రమిత వ్యాధులు షుగర్ ,బిపి వైరల్ హెపటైటిస్ ఏ,బి,సి, తదితర రక్త పరీక్షలు ఉచితంగా చేయడం జరుగుతుందని అవసరమైన వారికి మందులు ఇస్తామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ మంకిడి శ్రీనివాస్,ఐసిటిసి కౌన్సిలర్ రవీందర్, ఎస్ టి ఎస్ శ్రీనివాస్, స్టాఫ్ నర్స్ అనూష , ఎన్జీవో సిబ్బంది తదితరులు ఉన్నారు..

## రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

### జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్

**జగిత్యాల :** రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ అన్నారు.జిల్లా లోని సారంగాపూర్ మండల కేంద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ ఆకస్మిక తనిఖీ చేశారు..గురువారం జిల్లాలోని సారంగాపూర్ మండల ప్రాథమిక ఆరోగ్య



కేంద్రంలో కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి ఓపీ సేవలు, ఐపీ సేవలు ,రికార్డ్స్ ల్యాబ్ రికార్డ్స్ ఐపీ, రికార్డ్స్ మెడికల్ ఫార్మసి పరిశీలించారు.ఆసుపత్రిలో వైద్య సేవలను గురించి నేరుగా పేషంట్లని వివరాలు అడిగి తెలుసుకున్నారు.వైద్య సేవలు మెరుగు పరచాలని డాక్టర్లు సమయ పాలన పాటించాలని కలెక్టర్ ఆదేశించారు.రోజుకు ఎన్ని ఓ.పి.లను చూస్తున్నారు అని ఆరా తీశారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ముందస్తు వర్షాకాలం డెంగ్యూ వైరల్ ఫీవర్లకు మందులు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని అధికారులను ఆదేశిం చారు.. ఎక్స్పైర్ అయినటువంటి మెడిసిన్ ఉండకుండా చూసుకోవాలని, డాక్టర్లను వివరాలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చూడాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలోని వున్న పిచ్చి మొక్కలను ఎప్పటికప్పుడు తొలగించాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట జగిత్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి మధు సుధన్, మాత సంరక్షణ అధికారి ముసుకు మహిపాల్ రెడ్డి ఆస్పత్రి సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ అభివృద్ధి అధికారి ని



**అగ్ని ధార న్యూస్, మందమర్రి మండలం జూన్ 5** మర్యాదపూర్వకంగా..కలిసిన ముల్కల్ల రాజేంద్రప్రసాద్ బృందం మంచిర్యాల జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారిగా పదవి బాధ్యతలు స్వీకరించిన,చాతరాజు దుర్గ ప్రసాద్ ఈడి మరియు డి.డిని మర్యాదపూర్వకంగా కలిసి,శుభాకాంక్షలు తెలియజేసిన బహుజన్ సమాజ్ పార్టీ,మంచిర్యాల జిల్లా అధ్యక్షులు ముల్కల్ల రాజేంద్రప్రసాద్. ఉపాధ్యక్షులు నాగుల కిరణ్ బాబు,బెల్లంపల్లి అసెంబ్లీ అధ్యక్షులు దాగాం శ్రీనివాస్,మంచిర్యాల పట్టణ నాయకులు బూడిద మల్లేష్,కుమ్మరి కృష్ణ చైతన్య తదితరులు.

## కళ్యాణిఖని ఓపెన్‌కాస్ట్ ప్రాజెక్టులో 3 క్యూబిక్ మీటర్ల శవల్స్ ప్రారంభం



**అగ్ని ధార న్యూస్, మందమర్రి మండలం జూన్ 5**మందమర్రి ఏరియాలోని, కళ్యాణిఖని ఓపెన్‌కాస్ట్ ప్రాజెక్టు (కేకే ఓ సి పి) లో ఇవాళ 3 క్యూబిక్ మీటర్ల శవల్స్‌ను ఏరియా జి.ఎం జి.దేవేందర్ ముఖ్యఅతిథిగా పాల్గొని ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా జిఎం జి.దేవేందర్ మాట్లాడుతూ,ఈ కొత్త శవల్స్ పరిచయం వల్ల ప్రాజెక్ట్ లో త్వరితగతిన ఉత్పత్తి పెరుగుతుంది.ఇది సంస్థ యొక్క లక్ష్యాలను చేరుకునే దిశగా పెద్ద అడుగు" అని తెలిపారు. అలాగే, ఈ విజయానికి బృందంగా పని చేసిన ఇంజినీరింగ్,ఆపరేషన్ సిబ్బందిని ఆయన అభినందించారు.ఉద్యోగులు మరియు యాజమాన్యం కలసి భద్రతతో కూడిన, సమర్థవంతమైన ఉత్పత్తికి కట్టుబడి పని చేయాలని అన్నారు.ఈ శావల్స్ యొక్క ఒకదాని అంచనా విలువ సుమారు 1,71,92,458 (కోటి డెబ్బై ఒక లక్షల తొంబైరెండు వేల నాలుగు వందల యాభై ఎనిమిది రూ.)అని అన్నారు.ఈ కార్యక్రమంలో.. ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ శైలేంద్ర సత్యనారాయణ,కేకే ఓ సి పి ప్రాజెక్టు అధికారులు ఎం. మల్లయ్య,ఏరియా ఇంజినీర్ వెంకటరమణ,ప్రాజెక్ట్ ఇంజినీర్ ఎన్.వెంకట వంశీధర్,మేనేజర్ కె. రామరాజు,సిఎంఓఎఐ మందమర్రి అధ్యక్షులు ఎస్. రమేష్,పిట్ సెక్రటరీ కుమారస్వామి మరియు ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఇందిరా మహిళా శక్తి క్యాంటిన్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే






**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి**పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఇందిరా మహిళా శక్తి గ్రూపుకి కేటాయించిన క్యాంటిన్ ను స్థానిక నాయకులతో, ఆసుపత్రి అధికారుల తో కలిసి ప్రారంభించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు.

**ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లాడుతూ...**

పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి లో ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా ఆసుపత్రి కి వచ్చి వెళ్లే ప్రజల కోసం, రోగుల కోసం ప్రభుత్వ ప్రోత్సహంతొని ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీతొని ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన మహిళా క్యాంటిన్ ను ప్రారంభించుకోవడం జరిగింది.. మహిళలకు జీవనోపాధి కల్పించడంకోసం రాష్ట్ర ప్రభుత్వం మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుంది. మహిళా గ్రూపుల ద్వారా మహిళలకు సేవా చేసే అవకాశం రావడం చాలా గర్వకారణం అందరి సహకారంతో ఈ మహిళా క్యాంటిన్ ముందు ముందు కూడా మంచి పురోగతి సాధించాలని ఎమ్మెల్యే కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప,నుగుల్లా మల్లయ్య, భూతగడ్డ సంపత్,బొడ్డుపల్లి శ్రీనివాస్, ఉప్పు రాజు, బొంకురి అవినాష్, జెడల సురేందర్, దొడ్డుపల్లి జెగదీష్,తూముల సుభాష్, గుజ్జుల కుమార్, శ్రీనివాస్,ఆసుపత్రి జిల్లా సూపరింటెండెంట్ శ్రీధర్,డిస్ట్రిక్ట్ రూరల్ డెవలప్మెంట్ ఆఫీసర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# కమల్ 'కన్నడ' వివాదం.. ఏది మాట్లాడినా వివాదమే


'తమిళ భాష నుంచే కన్నడ పుట్టింది' అని కమల్ హాసన్ చేసిన వ్యాఖ్యలు పెద్ద దుమారాన్నే రేపాయి. మా భాషను తక్కువ చేసి మాట్లాడతావా? అని ఆయన నటించిన థగ్ లైఫ్ సినిమాపై కర్ణాటక ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ (కేఎఫ్‌సీసీ) నిషేధం ప్రకటించింది. అప్పటికీ కమల్ వెనక్కుతగ్గలేదు. తన సినిమా కర్ణాటకలో రిలీజ్ చేయాలని కోర్టుకెళ్లాడు. అసలు ఏ ఆధారంతో అటువంటి కామెంట్లు చేశారు? సారీ చెప్తే అయిపోతుందిగా అని న్యాయస్థానం చీవాట్లు పెట్టింది.

ఏది మాట్లాడినా వివాదమే..

అప్పటికీ కమల్ క్షమాపణ చెప్పడం కాదుకదా.. అసలు కర్ణాటకలో సినిమా విడుదల చేయట్లేదని ప్రకటించాడు. తాజాగా ఈ వ్యవహారం హీరో రానా దగ్గుబాటికి వద్ద ప్రస్తావనకు వచ్చింది. రానా నాయుడు- రెండో సీజన్ వెబ్ సిరీస్ ప్రమోషన్స్‌లో కమల్- కన్నడిగుల మధ్య రాజుకున్న వివాదం గురించి రానా మాట్లాడుతూ.. అభిప్రాయాలు వ్యక్తం చేసే ప్లాట్‌ఫామ్‌గా సోషల్ మీడియా మారిపోయింది. మొదట్లో ఇలాంటి మాధ్యమాలన్నీ ఏం లేవు. ఇప్పుడు ఏది మాట్లాడినా వివాదాస్పదమవుతోంది. ప్రతీది రాజకీయం చేస్తున్నారు అన్నాడు. ఇకపోతే రానా దగ్గుబాటి, విక్టరీ వెంకటేశ్ ప్రధాన పాత్రల్లో నటించిన రానా నాయుడు రెండో సీజన్ జూన్ 13 నుంచి నెట్‌ఫ్లిక్స్‌లో విడుదల కానుంది.

# సంక్రాంతి బరిలో మాస్ మహారాజా..

టాలీవుడ్‌లో సంక్రాంతి సినిమాలకు ఉండే క్రేజే వేరు. ఆ పండుగ వచ్చిందంటే చాలు.. రెండు తెలుగు రాష్ట్రాల్లో బాక్సాఫీస్ వద్ద తీవ్రమైన పోటీ ఉంటుంది. ఏడాది ముందు నుంచే పొంగల్‌కు చిత్రాలు రిలీజ్ చేయాలని ప్లాన్స్ వేసుకుంటూ ఉంటారు. ప్రధాన ఈ పండగకు స్టార్ హీరోల మధ్యే పోటీ ఉంటుంది. అయితే వచ్చే ఏడాది సంక్రాంతికి ఊహించని విధంగా నవీన్ పోలిశెట్టి బరిలో నిలిచాడు. వచ్చే ఏడాది సంక్రాంతికి ఇప్పటికే చిరంజీవి విశ్వంభర బెర్త్ ఖాయం చేసుకోగా.. అనగనగా ఒక రాజు మూవీతో నవీన్ సైతం పోటీలోకి వచ్చేశాడు. ఈ చిత్రాన్ని డైరెక్టర్ మారి తెరకెక్కిస్తున్నారు. సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ చిత్రాన్ని సంక్రాంతి సందర్భంగా జనవరి 14న విడుదల చేయనున్నారు. ఈ విషయాన్ని టీమ్ ఇటీవల ప్రకటించింది. తాజాగా మరో స్టార్ హీరో సంక్రాంతికి సై అంటున్నారు. మాస్ మహారాజా రవితేజ పొంగల్ పోటీకి సిద్ధమయ్యారు. ఆయన కెరీర్‌లో నటిస్తోన్న 76వ చిత్రాన్ని ఇవాళ ప్రకటించారు. ఈ సినిమాకు తిరుమల కిశోర్ దర్శకత్వం వహించనున్నారు. ఈ మూవీని ఎస్ఎల్‌వీ బ్యానర్‌లో సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్నారు. ఈ సినిమాను గురువారం పూజా కార్యక్రమాలతో ప్రారంభించారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ నిర్మాణ సంస్థ ట్వీట్ చేసింది. దీంతో పొంగల్ బాక్సాఫీస్ వద్ద భారీ పోటీ నెలకొంది.




# నా కన్నతల్లే నాకు కన్నప్ప..

## 'మై కన్నప్ప స్టోరీ' అంటూ మోహన్‌బాబు ప్రత్యేక వీడియో



మంచు విష్ణు కథానాయకుడిగా నటించిన కన్నప్ప చిత్రం జూన్ 27న ప్రేక్షకుల ముందుకు రాబోతున్న విషయం తెలిసిందే. ముఖేశ్ కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో మోహన్‌బాబుతో పాటు ప్రభాస్, అక్షయ్ కుమార్ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. అయితే ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా.. మంచు విష్ణు మీ లైఫ్‌లో కన్నప్ప ఎవరో అంటూ ఒక వీడియోను పంచుకోండి అంటూ అభిమానులను కోరాడు. ఇందులో భాగంగా తాజాగా మోహన్ బాబు ఒక వీడియోను పంచుకున్నాడు. నా లైఫ్‌లో కన్నప్ప మా అమ్మే అంటూ ఒక వీడియోను పంచుకున్నాడు. ఒక అమాయకుడు, ఆటవికుడైన తిన్నడు(కన్నప్ప).. పరమేశ్వరుడికి తన కళ్లు ఇచ్చి చరిత్రలో కన్నప్పగా మిగిలిపోయాడు. అలాగే మన ఆకలిని తెలుసుకుని మనకు అన్నం పెట్టేది అమ్మ. మనకు ఏది కావాలంటే అది వారి శక్తికి మించి అమ్మానాన్నలు మనకు ఇస్తారు. నా దృష్టిలో మా అమ్మానాన్నలు కన్నప్పలు అని మోహన్ బాబు అన్నారు. మా అమ్మ పేరు లక్ష్మమ్మ. దురదృష్టవశాత్తు ఆమెకు పుట్టుకతోనే రెండు చెవులు వినిపించేవి కాదు. ఆ మహాతల్లికి పరమేశ్వరుడు ఐదుగురు సంతానాన్ని ప్రసాదించాడు. ఒకచోట బస్సు దిగి మేము ఇంటికి వెళ్లాలంటే.. సుమారు ఏడు కిలోమీటర్లు నడిచి వెళ్లాలి. ఆ దారి కూడా అంతంత మాత్రామే ఉండేది. మాది ద్వీపం లాంటి ఊరూ.. ఆ ఊరికి వెళ్లాలంటే.. ఒక కాలువ, సువర్ణముఖి నదిని దాటితేగాని ఊర్లోకి వెళ్లలేం. అలాంటి దారిలో చెవులు వినిపించని మా తల్లి ఐదుగురిని మోసుకుంటూ ఆ దారిలోనే ప్రయాణించేది. అది ఎంత కష్టమో ఒక్కసారి ఆలోచించండి. అప్పుడప్పుడు ఈ విషయాలు తలుచుకుంటూ బాధపడేవాడిని. నా కంఠం బాగుందని అందరూ మెచ్చుకున్నప్పుడు ఈ మాటలు నా తల్లికి వినిపిస్తే ఎంత బాగుండేది పరమేశ్వరా అని ఎన్నిసార్లు వేడుకున్నానో లెక్కలేదు. నా జీవితంలో నా తల్లే నాకు కన్నప్ప అంటూ మోహన్ బాబు ఎమోషనల్ అయ్యాడు.

# ట్రావెల్ థ్రిల్లర్‌తో వస్తున్న వడివేలు, ఫహాద్ ఫాసిల్..

## ఆకట్టుకుంటున్న 'మారీసన్' టీజర్



తమిళ హాస్యనటుడు వడివేలు మలయాళ స్టార్ హీరో ఫహాద్ ఫాసిల్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం మారీసన్ ట్రావెల్ థ్రిల్లర్‌గా రాబోతున్న ఈ సినిమాకు సుధీష్ శంకర్ దర్శకత్వం వహిస్తుండగా.. సూపర్ గుడ్ ఫిల్మ్స్ బ్యానర్ ఆర్.బి. చౌదరి నిర్మిస్తున్నాడు. కోవై సరళ, వివేక్ ప్రసన్న, సితార, పిఎల్ తేనప్పన్, లివింగ్‌స్టన్, రేణుక, శరవణ సుబ్బయ్య, కృష్ణ, హరిత, టెలిఫోన్ రాజా తదితరులు ఇందులో కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం త్వరలో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి టీజర్‌ను విడుదల చేశారు మేకర్స్. ఈ టీజర్‌ని 1957లో వచ్చిన క్లాసిక్ చిత్రం 'మాయాబజార్'లోని ఆహా ఇన్న నిలావినిలే(లాహిరి లాహిరి లాహిరిలో) అనే పాటతో కట్ చేశారు మేకర్స్. టీజర్ చూస్తుంటే.. వడివేలు, ఫహాద్ ఫాసిల్ అనుకోకుండా బైక్‌పై ప్రయాణం చేస్తూ ఆ ప్రయాణంలో జరిగిన సంఘటనల ఆధారంగా ఈ సినిమా రాబోతున్నట్లు తెలుస్తుంది. 'మామన్నన్' చిత్రం తర్వాత ఈ ఇద్దరు నటులు కలిసి నటిస్తుండటంతో మూవీపై భారీ అంచనాలు ఉన్నాయి. ఇప్పటికే విడుదలైన ఈ చిత్ర పోస్టర్లు ప్రేక్షకులను ఆకట్టుకోగా, తాజాగా విడుదలైన టీజర్ సినిమాపై ఆసక్తిని మరింత పెంచింది.



# పెళ్లైన తగ్గేదే లే అంటున్న అక్కినేని కోడలు

తెలుగు రాష్ట్రాల నుండి ఎంతో మంది ముద్దుగుమ్మలు ఇండస్ట్రీకి వస్తున్నారు. కాని అందులో కొందరు మాత్రమే తమ టాలెంట్‌తో నిలబడుతున్నారు. వారిలో తెనాలి అమ్మాయి శోభిత ధూళిపాళ్ల కూడా ఒకరు. ఆరంభంలోనే అందాలతో మాయ చేసిన ఈ చిన్నది.. దేశ వ్యాప్తంగా పేరు ప్రఖ్యాతలు అందిపుచ్చుకుంది. టీనేజ్‌లోనే మోడలింగ్ రంగంలోకి వెళ్లిన శోభిత 2013లో జరిగిన మిస్ ఇండియా అందాల పోటీల్లో పాల్గొని తృటిలో కిరీటాన్ని చేజార్చుకుంది. ఇక అదే ఏడాది మిస్ ఎర్త్ ఇండియా అందాల పోటీల్లోనూ కంటెస్టెంట్‌గా పాల్గొంది. దాంతో శోభితకు అంతర్జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు లభించింది. 'రామన్ రాఘవ్ 2.0' అనే హిందీ చిత్రంతో నటిగా మారిన ఈ ముద్దుగుమ్మ ఆ తర్వాత 'చెఫ్', 'కళాకంది' వంటి బాలీవుడ్ చిత్రాలలో నటించింది. ఇక అడివి శేష్ 'గూఢచారి' మూవీతో శోభిత ధూళిపాళ్ల టాలీవుడ్‌లోకి వచ్చింది. ఈ సినిమాలో తన అందం, పర్‌ఫార్మెన్స్‌తో అదరగొట్టింది. ఈ సినిమా హిట్ అయిన శోభితకి తెలుగులో పెద్దగా అవకాశాలు రాలేదు. చాలా రోజుల తర్వాత 'మేజర్'తో తెలుగు చిత్రంలో కనిపించి మెప్పించిన కూడా..ఎందుకో ఈ అమ్మడికి అవకాశాలు ఇవ్వడం లేదు. శోభిత తన కెరీర్‌లో అదిరిపోయే హాట్ షో చేసింది. అలాగే, రొమాంటిక్ సీన్స్‌లోనూ నటించింది. 'మంకీ మ్యాన్' అనే హాలీవుడ్ మూవీలో ఈ చిన్నది వేశ్య పాత్రలో కనిపించింది. గ్లామర్ షోకు చిరునామాగా శోభిత ధూళిపాళ్ల ఎన్నో ఏళ్లుగా రచ్చ చేస్తుంది. అక్కినేని నాగ చైతన్యని వివాహం చేసుకొని అక్కినేని కోడలిగా మారాక కూడా శోభిత అందాలను ఆరబోస్తూ రచ్చ లేపుతోంది. ఇందులో భాగంగానే తనదైన గ్లామర్‌ను చూపిస్తూ తీసుకున్న హాట్ హాట్ ఫొటోలు, వీడియోలను సోషల్ మీడియాలో షేర్ చేస్తోంది. తద్వారా ఈ బ్యూటీ తరచూ ట్రెండ్ అవుతూ నేషనల్ వైడ్‌గా హాట్ టాపిక్‌గా నిలుస్తూ ఉంటుంది. శోభిత ధూళిపాళ్ల తాజాగా తన సోషల్ మీడియా ఖాతాలో నైట్ వేర్ డ్రెస్ ధరించి రచ్చ లేపుతుంది. శోభిత షేర్ చేసిన ఫొటోలకు నెటిజన్ల నుంచి భారీ రెస్పాన్స్ వచ్చి పిక్స్ వైరల్‌గా మారుతున్నాయి.

Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
RNI TITLE CODE:TELTEL/2024/89359 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com